

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

| RNI APTEL 2013/54510 |



ESTD : 2012

పల్లె వెలుగు తెలుగు దినపత్రిక

ప్రకటనలు ఇవ్వబడును

మీ ప్రకటనకు మేమే వేదిక... విస్తృత పాఠక లోకం వరకు!

జన్మదిన శుభాకాంక్షలు | వివాహ / శుభకార్యాల ప్రకటనలు | సంతాపం / శ్రద్ధాంజలి | స్థలం / భూమి / ఇల్లు ప్రకటనలు | రాజకీయ ప్రకటనలు | ఉద్యోగ ప్రకటనలు | షాప్ / వ్యాపార ప్రారంభోత్సవాలు | విద్యా / ఆసుపత్రి ప్రకటనలు | లీగల్ నోటీసులు | టెండర్లు / ఇతర వాణిజ్య ప్రకటనలు | డాక్యుమెంట్ / పాస్‌పోర్ట్ మిస్సింగ్ నోటీసులు

మీ ప్రకటన.. మా పత్రికలో... వేగంగా - విశ్వసనీయంగా

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ 9440394488 9849499960



Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 301 పేజీలు - 08 వెల - 05/- బుధవారం 28-10-2026


## పోలవరాన్ని వచ్చే ఏడాది మార్చి నాటికి

# పూర్తి చేస్తాం!

- లిటిగేషన్లతో స్థానిక ఎన్నికలు ఆపాలని గొడ్డలి పార్టీ చూస్తోందన్న చంద్రబాబు
- ఎన్నికలు ఆపేందుకు ఏకంగా 62 పిటిషన్లు దాఖలు చేశారని ఆరోపణ
- హింసను వీడి వైసీపీ నేతలు జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపు
- ట్రిపుల్ ఇంజన్ సర్కారుతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ధీమా
- రెండున్నరేళ్ల పాలనను చూసి స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి




న్యాయస్థానాల్లో పిటిషన్లు వేసి ప్రభుత్వ కార్యకలాపాలను అడ్డుకోవడమే ప్రధాన రాజకీయంగా పెట్టుకుని, లిటిగేషన్లతో రాష్ట్రాభివృద్ధిని నిరోధించడమే లక్ష్యంగా 'గొడ్డలి పార్టీ' పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడ్డుకోవడానికి ఆ పార్టీ చేయని ప్రయత్నం లేదని, అభివృద్ధిని సహించలేని తత్వంతో వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. వారి సిద్ధాంతం క్రిమినలైజేషన్, లిటిగేషన్, ఫేక్ ప్రాపగాండా అయితే..

**తమ కూటమి సిద్ధాంతం సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అని ఆయన స్పష్టం చేశారు. రెండున్నరేళ్ల తమ కష్టాన్ని గుర్తించి, 2024 ఎన్నికల్లో ఇచ్చినట్లే, ఇప్పుడు స్థానిక ఎన్నికల్లో కూడా చారిత్రాత్మక మద్దతుతో కూటమిని ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌లతో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు.**

స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ వ్యవహరిస్తున్న తీరుపై ముఖ్యమంత్రి తీవ్ర విమర్శలు గుప్పించారు. "రాజకీయ పార్టీకి ఉండాల్సిన లక్షణాలు ఆ పార్టీకి లేవు. రాష్ట్రానికి మంచి జరగడం, అభివృద్ధి జరగడం వారికి ఇష్టం లేదు. అందుకే, ఎట్టి పరిస్థితుల్లోనూ స్థానిక సంస్థల

మిగతా 2లో



# పనితీరులో మార్పు

## రాకపోతే కఠినచర్యలు తప్పవు

- భూ సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని సహించేది లేదు
- భూ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి
- క్షేత్రస్థాయిలో సర్వేను పరిశీలించి రైతులకు భూమి విస్తీర్ణంపై స్పష్టత ఇవ్వాలి
- పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

రెవెన్యూ ఉద్యోగులు సక్రమంగా, బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే ప్రజలు ముఖ్యంగా రైతుల సమస్యలు తీరుతాయని ఈ విషయంలో ఇప్పటికే పలుమార్లు రెవెన్యూ ఉద్యోగులను ఆదేశించినప్పటికీ పూర్తిస్థాయి ఫలితాలు కనిపించలేదని భవిష్యత్తులో మార్పురాకపోతే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు హెచ్చరించారు. మంగళవారం నాడు ఉమ్మడి మెదక్ జిల్లాలోని రెవెన్యూ, రిజిస్ట్రేషన్, హౌసింగ్ శాఖల పనితీరుపై సంగారెడ్డి కలెక్టరేట్‌లో

మిగతాది 2లో

## ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు

# నోటీసులు!

- తదుపరి విచారణ నవంబర్ 17కు వాయిదా
- ఈసీ అఫిడవిట్‌పై స్పందనకు పిటిషనర్లకు రెండు వారాల గడువు
- ఫారం-6లో మార్పులపై విచారణలో వాదనలు
- 'సర్' నిర్ణయాలు ఏకగ్రీవమని ఈసీ వివరణ
- ఓటర్ల జాబితా నిర్వహణపై పిటిషన్లలో అభ్యంతరాలు




సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పనితీరును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు భారత ఎన్నికల సంఘానికి (ఈసీ) నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్లపై సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్ 17కు వాయిదా వేసింది.

# కేటీఆర్, హరీశ్ రావు

## భ్రమల్లో ఉన్నారు: మహేశ్ గౌడ్

● వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు గెలుస్తుందని మహేశ్ గౌడ్ ధీమా ● తెలంగాణలో బీజేపీ పని అయిపోయిందని వ్యాఖ్య ● ఆలోచన లేకుండా అప్పులు చేసి కేసీఆర్ రాష్ట్రాన్ని ముంచారని ఆరోపణ



బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు ఇంకా భ్రమల్లోనే జీవిస్తున్నారని, క్షేత్రస్థాయి వాస్తవాలను వారు గ్రహించడం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రంగా విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు గెలుచుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మేధావి అని చెప్పుకునే కేసీఆర్ ఎలాంటి ఆలోచన లేకుండా అప్పులు చేశారని మహేశ్ గౌడ్ విమర్శించారు. ఎల్ నినో ప్రభావం దేశవ్యాప్తంగా ఉంటే, దాని గురించి హరీశ్ రావు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

మిగతాది 2లో

## న్యూజిలాండ్‌పై 3--0తో టీ20

# సిరీస్ కైవసం

● కివీస్‌పై మూడో టీ20లో టీమిండియా ఘన విజయం ● యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ 38 బంతుల్లోనే 113 పరుగులు ● పవర్‌ప్లేలో 118 పరుగులు చేసి ప్రపంచ రికార్డు సృష్టించిన భారత్ ● ఈ విజయంతో 3-0 తేడాతో టీ20 సిరీస్‌ను కైవసం చేసుకున్న టీమిండియా ● భారీ లక్ష్యాన్ని కేవలం 13.2 ఓవర్లలోనే ఛేదించిన భారత జట్టు



న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20లో యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. పరుగుల సునామీ సృష్టిస్తూ కేవలం 38 బంతుల్లోనే 9 ఫోర్లు, 11 సిక్సర్ల సహాయంతో 113 పరుగులు చేయగా,

మిగతాది 2లో

# రైల్వేలో

**1,265 స్టేషన్ మాస్టర్ పోస్టులు**

మంగళవారం నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభమైన దరఖాస్తుల ప్రక్రియ

నవంబర్ 25 దరఖాస్తులకు చివరి తేదీగా ప్రకటన

అత్యధికంగా ముంబైలో 177, జమ్మూ-శ్రీనగర్‌లో 122 ఖాళీలు




నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు భారతీయ రైల్వే శాఖ శుభవార్త చెప్పింది. దేశవ్యాప్తంగా వివిధ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డుల (==దీ) పరిధిలో 1,265 స్టేషన్ మాస్టర్ పోస్టుల భర్తీకి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేసింది. సెంట్రలైజ్డ్ ఎంప్లాయ్‌మెంట్ నోటీస్ (జజుచీ) నెం. 08/2026 కింద ఈ నియామక ప్రక్రియను

## సామాన్యులకు ఏపీ ప్రభుత్వం

# ధరల ఊరట

● సామాన్యులకు ఊరట కల్పించేలా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం ● రేషన్ షాపుల ద్వారా రూ.100కే కిలో కందిపప్పు సరఫరా ● లీటర్ పామాయిల్ రూ.125, కిలో గోధుమ పిండి రూ.25కు అందించేందుకు చర్యలు

● మొబైల్ వాహనాల్లో 'ధరణి' బ్రాండ్ బియ్యం విక్రయాలకు ఆదేశం



రాష్ట్రంలో పెరుగుతున్న నిత్యావసరాల ధరల నుంచి సామాన్య ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ధరల నియంత్రణపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కందిపప్పు, పామాయిల్, గోధుమ పిండి వంటి సరుకులను అందుబాటు ధరలకు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వంపై నెలకు రూ.100 కోట్ల అదనపు భారం పడినా, ప్రజలకు మేలు చేకూర్చడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

**దీపావళి నాటికి రేషన్ షాపుల్లో రాయితీ సరుకులు**

నిత్యావసరాల ధరల నియంత్రణపై పౌరసరఫరాల శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.170 నుంచి రూ.200 పలుకుతున్న కందిపప్పును రేషన్ కార్డుదారులకు కేవలం రూ.100కే అందించాలని నిర్ణయించారు. అదేవిధంగా, లీటర్ పామాయిల్‌ను రూ.125కు, కిలో గోధుమ పిండిని రూ.25కే సరఫరా చేయాలని ఆదేశించారు. దీపావళి పండుగ నాటికి ఈ సరుకుల పంపిణీని ప్రారంభించేలా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ నిర్ణయం వల్ల లక్షలాది పేద, మధ్యతరగతి కుటుంబాలకు ధరల భారం నుంచి పెద్ద ఊరట లభించనుంది.

మిగతాది 2లో

# పోలింగ్ రోజున

## పులివెందులలోనే ఉంటా: జగన్

ఈ రెండేళ్లు ఓపిక పడితే వచ్చేది జగన్ 2.0 అన్న జగన్

అన్యాయం చేసిన అధికారులను వడ్డీతో సహా చెల్లించేలా చేస్తామని హెచ్చరిక

పులివెందులలో కార్యకర్తలపై చేయి వేస్తే తనపై వేసినట్లేనని స్పష్టీకరణ



# భారత చమురు

## కొనుగోళ్లపై అమెరికా ఒత్తిడి? కేంద్రం కీలక ప్రకటన!

- రష్యా చమురు దిగుమతులపై అమెరికా ఒత్తిడి లేదన్న హర్దీప్ పురి
- యుద్ధానికి ముందు రష్యా చమురుపై భారత్ ఆధారపడింది 0.2 శాతమే
- రాయితీల కారణంగా యుద్ధం తర్వాత పెరిగిన రష్యా చమురు కొనుగోళ్లు
- సెప్టెంబర్‌లో పెరిగిన మధ్యప్రాచ్య చమురు దిగుమతులు
- గల్ఫ్ చమురుపై రాయితీలతో తగ్గిన రష్యా దిగుమతులు




రష్యా నుంచి ముడి చమురు దిగుమతులను తగ్గించాలంటూ అమెరికా తమపై ఎలాంటి ఒత్తిడి చేయలేదని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి తెలిపారు. మంగళవారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు, రాయితీల ఆధారంగానే చమురు కొనుగోళ్లపై నిర్ణయాలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులు ఉక్రెయిన్ యుద్ధానికి ముందు చాలా తక్కువగా ఉండేవని పురి గుర్తుచేశారు. అప్పట్లో దేశ చమురు దిగుమతుల్లో రష్యా వాటా కేవలం 0.2 శాతమేనని చెప్పారు.

మిగతాది 2లో

# పనితీరులో మార్పు రాకపోతే కఠినచర్యలు తప్పవు



మంగళవారం నాడు ఉమ్మడి మెదక్ జిల్లాలోని రెవెన్యూ, రిజిస్ట్రేషన్, హౌసింగ్ శాఖల పనితీరుపై సంగారెడ్డి కలెక్టరేట్‌లో మంత్రి పొంగులేటి గారు సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రిగారు మాట్లాడుతూ రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం రీ-సర్వే చేపట్టింది

భూ సర్వే నిర్వహణకు సంబంధించి పలువురు తహసీల్దార్లు, సర్వేయర్లతో ముఖాముఖి నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే కోసం ఎన్ని గ్రామాలను కేటాయించారు, ఇప్పటివరకు ఎన్ని గ్రామాల్లో సర్వే పూర్తయింది, ఏ విధంగా సర్వే నిర్వహిస్తున్నారు, రోజుకు ఎన్ని ఎకరాల భూమిని సర్వే చేస్తున్నారు, సర్వే పూర్తి చేయడానికి ఎంత సమయం పడుతోంది తదితర అంశాలపై ఆరా తీశారు.

సర్వే సమయంలో సంబంధిత రైతుకు తన భూమి ఎంత విస్తీర్ణంలో ఉందో స్పష్టంగా తెలియజేయాలని తహసీల్దార్లు, సర్వేయర్లకు సూచించారు. భూమి విస్తీర్ణం, సరిహద్దులకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రైతులకు ఎలాంటి సందేహాలు లేకుండా వివరించాలని పేర్కొన్నారు.

తహసీల్దార్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు రెవెన్యూ అధికారులు సర్వే ప్రక్రియను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే పనుల పురోగతిని స్వయంగా పరిశీలిస్తూ, రైతుల సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకోవాలని ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా, రైతులకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఏడాదిన్నరలోపు వ్యవసాయ భూములతో పాటు ఆబాదీ ఆస్తుల రీ-సర్వేను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. తొలిదశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ-సర్వే కొనసాగుతోందని, రీ-సర్వే జరుగుతున్న గ్రామాల్లో జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని సూచించారు.

రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల సాకారమయ్యే వరకు విడతలవారీగా ఇళ్ల మంజూరు కొనసాగుతుందని మంత్రి పొంగులేటి గారు స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులపై నిర్మాణ వ్యయ భారాన్ని తగ్గించేందుకు సిమెంట్ బ్యాగ్‌ను కేవలం రూ.230కే అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం:
అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రిగారు ఆదేశించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులు వేగవంతంగా, పూర్తి పారదర్శకంగా, అర్హత ప్రాతిపదికన జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సమీక్షకు ముందు పలువురు ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల్లో నెలకొన్న భూ సమస్యలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులకు సంబంధించిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు సంబంధిత జిల్లా కలెక్టర్లకు మంత్రి పలు సూచనలు చేశారు. ప్రజాప్రతినిధులు అందించిన సలహాలు, సూచనలను స్వీకరించారు.

ఈ సమావేశంలో ఎంపీ రఘునందన్ రావు గారు, సురేశ్ షెట్కర్ గారు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి గారు, ఎమ్మెల్యేలు సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భారత చమురు కొనుగోళ్లపై అమెరికా ఒత్తిడి?

# కేంద్రం కీలక ప్రకటన!

రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులు ఉక్రెయిన్ యుద్ధానికి ముందు చాలా తక్కువగా ఉండేవని పురి గుర్తుచేశారు. అప్పట్లో దేశ చమురు దిగుమతుల్లో రష్యా వాటా కేవలం 0.2 శాతమేనని చెప్పారు. యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యా చమురుపై లభించిన రాయితీల కారణంగా దిగుమతులు పెరిగాయని వివరించారు.

అయితే, ఇటీవల పరిస్థితుల్లో మార్పు కనిపిస్తోందని మంత్రి తెలిపారు. మధ్యప్రాచ్య దేశాల నుంచి చమురు సరఫరాలు పెరుగుతున్నాయని, ఆ ప్రాంతం నుంచి మరింత చమురు సరఫరా అవుతుందని పేర్కొన్నారు. సెప్టెంబర్‌లో మధ్యప్రాచ్య దేశాల నుంచి భారత్ దిగుమతులను పెంచుకుంది. అదే సమయంలో చైనా నుంచి పోటీ పెరగడం, గల్ఫ్ దేశాల చమురుపై రాయితీలు లభించడంతో భారత రిఫైనరీలు రష్యా చమురు కొనుగోళ్లను తగ్గించినట్లు నౌకల రవాణా గణాంకాలు వెల్లడించాయి. రష్యా చమురు కొనుగోళ్లు ఇతర దేశాల చమురు ధరలతో పోలిస్తే ఎంత రాయితీ లభిస్తుందనే అంశంపై ఆధారపడి ఉంటాయని పురి తెలిపారు. "చివరకు ప్రతి నిర్ణయం దేశ ప్రయోజనాల ఆధారంగానే తీసుకుంటాం" అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, రష్యా ఇంధన ఎగుమతులపై కొత్త ఆంక్షలు, సుంకాల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్టోబర్‌లో జాతీయ ప్రయోజనాల నిబంధనల కింద మినహాయింపులు ఇచ్చారు. దీంతో భారత్‌పై విధించే అవకాశం ఉన్న భారీ సుంకాల నుంచి కొంత ఉపశమనం లభించింది.

భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య కూడా భారత్ ఇంధన సరఫరాలను స్థిరంగా కొనసాగించిందని పురి గతంలో పేర్కొన్నారు. రాబోయే రెండు దశాబ్దాల్లో ప్రపంచ ఇంధన డిమాండ్ పెరుగుదలలో దాదాపు నాలుగో వంతు భారత్ నుంచే ఉంటుందని ఆయన తెలిపారు.

# న్యూజిలాండ్‌పై 3--0తో టీ20 సిరీస్ కైవసం

పరుగులు చేయగా, టీమిండియా మరపురాని విజయాన్ని అందుకుంది. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే 3-0 తేడాతో భారత్ కైవసం చేసుకుంది. కివీస్ నిర్దేశించిన 199 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత బ్యాటర్లు ఊది పారేశారు. అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగడంతో ఈ భారీ స్కోరు కూడా చిన్నబోయింది. ఈ పోరులో భారత్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోగా.. న్యూజిలాండ్ బ్యాటర్లు మెరుగైన ఆటతీరు కనబర్చారు. డారిల్ మిచెల్ (52 బంతుల్లో 89 నాటౌట్), ఫిన్ అలెన్ (25 బంతుల్లో 40) మెరుపు ఇన్నింగ్స్‌లతో ఆతిథ్య నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 198 పరుగుల భారీ స్కోరు సాధించింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్, నితీశ్ రెడ్డి తలో వికెట్ పడగొట్టారు. అనంతరం 199 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ

(19 బంతుల్లో 45) కివీస్ బౌలర్లను ఊచకోత కోశారు. వీరిద్దరూ పవర్‌ప్లేలోనే టీ20 క్రికెట్‌లో సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించారు. తొలి 6 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా 118 పరుగులు జోడించారు. ఇది టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో అత్యధిక పవర్‌ప్లే స్కోరు కావడం విశేషం. ఈ క్రమంలో రొమేనియా (116/0) రికార్డును భారత్ బద్దలుకొట్టింది. కేవలం 2.2 ఓవర్లలోనే 50 పరుగులు, 5 ఓవర్లలోనే 100 పరుగులు పూర్తి చేసి పలు రికార్డులను తమ ఖాతాలో వేసుకుంది. తొలి వికెట్‌కు 133 పరుగుల భాగస్వామ్యం తర్వాత వైభవ్ ఔటైనా, అభిషేక్ తన జోరు కొనసాగించాడు. విధ్వంసకర ఇన్నింగ్స్‌తో 35 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం అభిషేక్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (5), సంజూ శాంసన్ (18) స్వల్ప వ్యవధిలో ఔటయ్యారు. చివర్లో తిలక్ వర్మ (1), నమన్ ధీర్ (4) లాంఛనాన్ని పూర్తి చేశారు. దీంతో టీమిండియా కేవలం 13.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి 6 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఈ విజయంతో సిరీస్‌ను భారత్ 3-0 చేజిక్కించుకోగా, మిగిలిన రెండు మ్యాచ్‌లు నామమాత్రం కానున్నాయి. అభిషేక్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

# పోలవరాన్ని వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తాం

తీవ్ర విమర్శలు గుప్పించారు. "రాజకీయ పార్టీకి ఉండాల్సిన లక్షణాలు ఆ పార్టీకి లేవు. రాష్ట్రానికి మంచి జరగడం, అభివృద్ధి జరగడం వారికి ఇష్టం లేదు. అందుకే, ఎట్టి పరిస్థితుల్లోనూ స్థానిక సంస్థల ఎన్నికలు జరగనీయకుండా చూడాలన్నదే వారి ఆలోచన. ఈ ఎన్నికలను ఆపడానికి ఏకంగా 62 పిటిషన్లు వేశారు. సర్వేపైనా, డీలిమిటేషన్ పైనా, బీసీ రిజర్వేషన్లపైనా కోర్టులకెక్కారు. ఇప్పుడు ఎన్నికలు జరగకపోతే కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధులు ఆగిపోతాయి. స్థానిక సంస్థలు అభివృద్ధి చెందడం ఆ పార్టీకి ఇష్టం లేదు. బెంగళూరు నుంచి వచ్చి హిట్ అండ్ రన్ తరహాలో దాడులు చేస్తున్నారు. తీవ్రవాదుల్లా వ్యవహరిస్తున్నారు. గొడ్డలి పార్టీ నేతలు ఈ హింసా విధానాన్ని విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో కలవాలి" అని చంద్రబాబు హితవు పలికారు.

తమ ప్రభుత్వ సహనాన్ని, సంయమనాన్ని కూడా ఆ పార్టీ దుర్వినియోగం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఆస్తుల కోసం సొంత చెల్లెల్ని, తల్లిని మోసం చేస్తున్నారు. అతని ఆలోచన ప్యాలెస్ కోసం, మా తపన పేద ప్రజల కోసం. గొడ్డలి పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా వాటిని సమర్థంగా దాటుకుని ముందుకెళతాం" అని వివరించారు.

ట్రిపుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి వేగం
గత ప్రభుత్వ పాలన విధ్వంసంతోనే సాగిందని, ప్రజాకంటక పాలనను అంతమొందించడానికే ప్రజలు కూటమికి చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని చంద్రబాబు గుర్తుచేశారు. "విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యతను ప్రజలు మాకు అప్పగించారు. ఎల్ నినో కరవు పరిస్థితులు, అర్ణబ్ తుపాను వంటి ప్రకృతి విపత్తులు ఎదురైనా ఎక్కడా అభివృద్ధి ఆగకుండా చర్యలు తీసుకున్నాం. బటన్ నొక్కుతున్నాం కానీ గుంతలు పూడ్చలేమని గత పాలకులు చేతులెత్తేస్తే, మేం సంక్షేమం అందిస్తూనే అభివృద్ధి చేసి చూపిస్తున్నాం. సాగునీటి ప్రాజెక్టుల నుంచి డేటా సెంటర్ల వరకు ప్రతిచోటా అభివృద్ధి కనిపిస్తోంది" అని అన్నారు.

విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా మూడు ఎకనామిక్ రీజియన్లను అభివృద్ధి చేస్తున్నామని, గ్రీన్ ఎనర్జీ కారిడార్ కింద రూ.27 వేల కోట్ల ప్రాజెక్టు రాష్ట్రానికి వచ్చిందని తెలిపారు. గత పాలకులు గోదావరిలో ముంచేసిన పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తాం అని హామీ ఇచ్చారు. రెండున్నరేళ్లలో ప్రతి రంగంలో మార్పు తీసుకొచ్చి, ప్రతి కుటుంబానికీ న్యాయం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని కొనసాగించడానికి స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి 'ట్రిపుల్ ఇంజన్' ప్రభుత్వానికి శక్తినివ్వాలని ప్రజలను కోరారు.

**సీట్ల సర్దుబాటుపై అపూర్వ కసరత్తు**

స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు కోసం తాను, పవన్ కల్యాణ్ గతంలో ఎన్నడూ చేయనంత కసరత్తు చేశామని చంద్రబాబు తెలిపారు. "ఎంపీటీసీ స్థాయి వరకు సీట్ల సర్దుబాటు, అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాం. జనాభా దామాషా ప్రకారం సోషల్ ఇంజనీరింగ్ ఆధారంగానే సీట్లు కేటాయించాం. కూటమి ధర్మాన్ని పాటిస్తూ బీ-ఫాం ఇచ్చిన అభ్యర్థుల గెలుపునకే నేతలు, కార్యకర్తలు కృషి చేయాలి. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఎవరూ వ్యవహరించవద్దు. ప్రస్తుతం సీట్లు ఇవ్వలేని వారికి భవిష్యత్తులో తప్పక న్యాయం చేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు.

# ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్య బాగ్చి, వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లను విచారించింది. ఎన్నికల సంఘం దాఖలు చేసిన అఫిడవిట్‌పై తమ స్పందన తెలియజేసేందుకు పిటిషనర్లకు రెండు వారాల గడువు ఇచ్చింది. విచారణ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ దోలా సేన్ తరఫున సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి వాదనలు వినిపించారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఉపయోగించే ఫారం-6లో మార్పులకు సంబంధించి ఎన్నికల సంఘం వ్యవహరించిన తీరుపై ఆమె అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఫారం-6లో మార్పులకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చినట్లు ఈసీ పత్రికా ప్రకటనలో పేర్కొందని ఆమె ఆరోపించారు. దీనిపై స్పందించిన ప్రధాన న్యాయమూర్తి.. పరిశీలిస్తామని తెలిపారు. మరోవైపు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)కు సంబంధించిన నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నామని ఎన్నికల సంఘం తన అఫిడవిట్‌లో పేర్కొంది. ఫారం-6ను మూడు సర్ ఉత్తర్వుల ద్వారా మార్చారన్న ఆరోపణను కూడా తోసిపుచ్చింది. ఎన్నికల సంఘం పనితీరులో పారదర్శకత, ఓటర్ల జాబితా నిర్వహణకు ఉపయోగించే జు=వాచీజు వ్యవస్థలో అధికారాల కేంద్రీకరణ, ఓటర్ల పేర్ల నమోదు, తొలగింపులపై ఈ పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభ్యంతరాలను పట్టించుకోకుండా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారంటూ గతంలో వచ్చిన వార్తల నేపథ్యంలో ఈ వివాదం మరింత చర్చనీయాంశమైంది. అయితే, 'సర్'కు సంబంధించిన తుది నిర్ణయాలు ఏకగ్రీవంగానే తీసుకున్నామని ఈసీ స్పష్టం చేసింది.

## కేటీఆర్, హరీశ్ రావు భ్రమల్లో ఉన్నారు: మహేశ్ గౌడ్

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు గెలుచుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మేధావి అని చెప్పుకునే కేసీఆర్ ఎలాంటి ఆలోచన లేకుండా అప్పులు చేశారని మహేశ్ గౌడ్ విమర్శించారు. ఎల్ నినో ప్రభావం దేశవ్యాప్తంగా ఉంటే, దాని గురించి హరీశ్ రావు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, 90,000 ఉద్యోగాలు పొందిన ప్రతి లబ్ధిదారుడు కాంగ్రెస్‌కే ఓటు వేస్తారని... క్షేత్రస్థాయిలో తమ పార్టీ బలంగా ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని... దేశంలో ఎక్కడా లేనంతగా తమ పార్టీలో సమన్వయం ఉందని మహేశ్ గౌడ్ తెలిపారు. నవంబర్‌లో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఆ తర్వాత తమ ప్రత్యక్ష లక్ష్యం ఎన్నికలేనని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని, ఆ పార్టీ పని అయిపోయిందని జోస్యం చెప్పారు. ప్రస్తుతం ఉన్న 8 ఎంపీ సీట్లలో రెండు కూడా గెలవడం కష్టమేనని.. మరోవైపు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలలో ఒక్కరు కూడా గెలవరని అన్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో 40 శాతం సీట్లు తమకే వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## పోలింగ్ రోజున పులివెందులలోనే ఉంటా: జగన్

(మొదటి పేజీ తరువాయి)

"ఈ రెండేళ్లు ఓపిక పట్టండి.. వచ్చేది జగన్ 2.0" అని పార్టీ శ్రేణులకు వైసీపీ అధినేత జగన్ పిలుపునిచ్చారు. పులివెందులలోని తన క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన ఆయన... అధికార కూటమిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పులివెందుల నుంచి మొదలయ్యే ధ్వని రాష్ట్రమంతా వినిపించాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని తుడిచిపెట్టేస్తామని ధీమా వ్యక్తం చేశారు. "మా టైమ్ వచ్చినప్పుడు, చట్టాన్ని అతిక్రమించి అన్యాయం చేసిన ఏ అధికారినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు. వారు సర్వీసులో ఉన్నా, ఒకవేళ రిటైర్ అయిపోయినా సరే.. ఎక్కడున్నా తీసుకొచ్చి చట్టం ముందు నిలబెట్టి చర్యలు తీసుకుంటాం. వడ్డీతో సహా చెల్లించేలా చేస్తాం" అని తీవ్రంగా హెచ్చరించారు. పులివెందులలో తమ కార్యకర్తలపై చేయి వేస్తే, తనపై చేయి వేసినట్లేనని ఆయన స్పష్టం చేశారు. "మన హక్కులు మనమే కాపాడుకోవాలి. తిరగబడండి" అని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో అధికార కూటమి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. "ఎన్నికల్లో 50 శాతం సీట్లలో పోటీ చేస్తున్నది మా అక్కచెల్లెమ్మలే. వారి నామినేషన్లను నడిరోడ్డుపై అడ్డుకుంటున్నారు. అక్కచెల్లెమ్మల చీరలు చించి దాడులు చేశారు. ఇలా చేయడానికి మీకు సిగ్గుందా? వైసీపీ హయాంలోనే మహిళలకు నిజమైన న్యాయం జరిగింది. ఇప్పుడు చంద్రబాబు చేస్తున్న పనులకు ఆయనే సిగ్గుతో తలదించుకోవాలి" అని మండిపడ్డారు. నామినేషన్ల ప్రక్రియలో అడుగడుగునా అక్రమాలు జరిగాయని జగన్ ఆరోపించారు. "కూటమి నేతలే 17 మున్సిపాలిటీలు ఏకగ్రీవమని ప్రకటించుకున్నారు. నా సొంత నియోజకవర్గమైన పులివెందులలోనే కేవలం 20 వార్డుల్లో నామినేషన్లు వేయగలిగాం. 7 జడ్పీటీసీ స్థానాలకు గాను 4 చోట్ల మాత్రమే పోటీ జరుగుతోంది. స్క్రూటినీ పేరిట 2 మండలాల్లో మా నామినేషన్లను అన్యాయంగా తిరస్కరించారు" అని దుయ్యబట్టారు. కార్యకర్తలంతా ధైర్యంగా ఉండాలని, వారికి తాను అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ రోజున తాను స్వయంగా పులివెందులలోనే ఉంటానని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయమని అన్నారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని... మీ అన్న మీకు తోడుగా ఉంటాడని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

# రైల్వేలో 1,265 స్టేషన్ మాస్టర్ పోస్టులు

(మొదటి పేజీ తరువాయి)

రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డుల (==దీ) పరిధిలో 1,265 స్టేషన్ మాస్టర్ పోస్టుల భర్తీకి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేసింది. సెంట్రలైజ్డ్ ఎంప్లాయ్‌మెంట్ నోటీస్ (జజుచీ) నెం. 08/2026 కింద ఈ నియామక ప్రక్రియను చేపడుతున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పోస్టులకు మంగళవారం నుంచే ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. అర్హులైన అభ్యర్థులు నవంబర్ 25, 2026 వరకు తమ దరఖాస్తులను సమర్పించవచ్చని రైల్వే శాఖ స్పష్టం చేసింది. దేశంలోని వివిధ రైల్వే జోన్‌లలో ఈ ఖాళీలు అందుబాటులో ఉండటంతో, అభ్యర్థులు తమకు అనువైన ప్రాంతంలో పోటీ పడేందుకు అవకాశం లభించింది. మొత్తం ఖాళీల్లో అత్యధికంగా ఆర్ఆర్‌బీ ముంబై పరిధిలో 177 పోస్టులు ఉండగా, ఆ తర్వాత జమ్మూ-శ్రీనగర్‌లో 122, చెన్నైలో 119 పోస్టులు ఉన్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే ముందు అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా అర్హతలు, పరీక్షా విధానం, సిలబస్, ఖాళీల వివరాలు వంటి పూర్తి సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని రైల్వే మంత్రిత్వ శాఖ సూచించింది. ప్రత్యేక టికెట్ తనిఖీ డ్రైవ్ ఇదిలా ఉండగా, సెంట్రల్ రైల్వే నెట్‌వర్క్‌లో అక్టోబర్ 31 వరకు ప్రత్యేక టికెట్ తనిఖీ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రైల్వే శాఖ మరో ప్రకటనలో తెలిపింది. రాయితీ టికెట్లు, రిజర్వేషన్ కోటాలు, రైల్వే పాస్‌లు, గ్రూప్ బుకింగ్‌లపై ప్రధానంగా దృష్టి సారించి ఈ తనిఖీలు చేపడుతున్నారు. ప్రయాణికులు రాయితీలు, కోటాల కింద ప్రయాణిస్తున్నట్లయితే తమ అర్హతను నిరూపించేందుకు ఒరిజినల్ గుర్తింపు కార్డును తప్పనిసరిగా చూపించాలని టికెట్ తనిఖీ సిబ్బంది స్పష్టం చేస్తున్నారు. ఆధార్, పాస్‌పోర్ట్, పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ, ప్రభుత్వ గుర్తింపు కార్డు, విద్యార్థి ఐడీ కార్డు వంటివాటిని అసలు పత్రాల రూపంలోనే చూపించాలి. ఫోన్‌లో ఉన్న ఫోటో లేదా జిరాక్స్ కాపీలను అంగీకరించబోమని అధికారులు తేల్చిచెప్పారు. రైల్వే స్టేషన్లతో పాటు లోకల్ రైళ్లలోనూ ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి.

# సామాన్యులకు ఏపీ ప్రభుత్వం ధరల ఊరట

**'ధరణి' బియ్యం ఇక మండల కేంద్రాల్లోనూ..**

ప్రభుత్వం 'ధరణి' బ్రాండ్ పేరుతో రైతు బజార్లలో విక్రయిస్తున్న నాణ్యమైన బియ్యాన్ని ఇకపై రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు, మండల కేంద్రాలకు విస్తరించాలని సీఎం ఆదేశించారు. మొబైల్ వాహనాల ద్వారా ప్రజల వద్దకే వెళ్లి ఫైన్ రకం బియ్యాన్ని కిలో రూ.49, సూపర్ ఫైన్ రకాన్ని రూ.50 చొప్పున విక్రయించాలని స్పష్టం చేశారు. బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలను అదుపు చేసేందుకు రైస్ మిల్లర్లు, హోల్‌సేల్ అసోసియేషన్లతో ప్రభుత్వం జరిపిన చర్చలు ఫలించాయి. బీపీటీ స్టీమ్ బియ్యాన్ని కిలో రూ.66కు, సాధారణ స్టీమ్ బియ్యాన్ని రూ.47కు మించకుండా విక్రయించేందుకు మిల్లర్లు అంగీకరించినట్లు అధికారులు సీఎంకు వివరించారు. పొరుగు రాష్ట్రాలకు ధాన్యం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద నిఘా పటిష్టం చేయాలని చంద్రబాబు ఆదేశించారు.

ఉల్లి ధరల నియంత్రణకు చర్యలు
ఉల్లి ధరల నియంత్రణకు ప్రభుత్వం ఇప్పటికే జోక్యం చేసుకుని రైతు బజార్లలో కిలో రూ.35కే విక్రయిస్తున్నట్లు అధికారులు తెలిపారు. త్వరలోనే మరో 800 మెట్రిక్ టన్నుల ఉల్లిని అందుబాటులోకి తెచ్చి ధరలు మరింత తగ్గేలా చూస్తామని హామీ ఇచ్చారు. కర్నూలు నుంచి కొత్త పంట మార్కెట్‌కు వస్తే ధరలు పూర్తిగా అదుపులోకి వస్తాయని అంచనా వేశారు.

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నిరంతరం పర్యవేక్షించాలని, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా తక్షణమే జోక్యం చేసుకోవాలని సీఎం అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతున్నప్పటికీ, ధరల పెరుగుదల నుంచి ప్రజలను కాపాడటమే తమ ప్రథమ కర్తవ్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు

## నంద్యాల మున్సిపల్ ఎన్నికల్లో ఫ్యాన్ జోరు. ఓటమి భయంతో బెంబేలెత్తిపోతున్న టిడిపి నాయకులు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలో నేడు వైసీపీ అభ్యర్థులు 5వార్డు మజీద్ ఖాన్, 6వార్డు జరీనా, 13వార్డు మనోహర్ రెడ్డి, చైర్మన్ అభ్యర్థి దాల్మిల్ అమీర్



బాషా,లను ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలనిమాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్ర కిషోర్ రెడ్డి, మాజీ ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ఎస్ డి పి ఐ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో కుటుంబ ప్రభుత్వం అధికారులకు వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న ఎక్కడ కూడా అభివృద్ధి నోచుకోలేదని ఎన్నికల సమయంలో మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్నారే కానీ ఇచ్చిన హామీలను పక్కనపెట్టి వారి నాయకులకు దోచిపెట్టడం దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ప్రజలు నిత్యవసర సరుకులు కొనే పరిస్థితి లేకుండా అమాంతంగా పెరిగిపోయాయని, సంపద సృష్టించడం అంటే ప్రజలపై భారం మోపడమేనని తెలియజేశారు. ఇప్పటివరకు నంద్యాలలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పలేని పరిస్థితిలో టిడిపి నాయకులు ఉన్నారని, స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజల వద్దకు వెళ్లలేక ఓటమి భయంతో దాడులకు తెగబడుతున్నారని, మీరు ఎన్ని కుయుక్తులు పన్నిన ప్రజలు మంచి చేసిన వారికే ఓటు వేస్తారని తెలియజేశారు.

## అధికారులకుబి,ఫారంఅందజేస్తున్న జనసేన సైనికులు

దొర్నిపాడు అక్టోబర్ 27 పల్లె వెలుగు న్యూస్ త్వరలో జరగబోయే స్థానిక ఎంపిటిసి,



జడ్పిటిసి ఎన్నికల్లో భాగంగా దొర్నిపాడుమండలం నుండి జనసేన పార్టీ తరఫున దొర్నిపాడు నుండి పోటీచేస్తున్న ఇంద్రావతి,అదేవిధంగాఅమ్మిరెడ్డినగర్, రామచంద్రాపురం గ్రామాల నుండి జనసేన పార్టీ నుండిపోటీచేస్తున్నఅభ్యర్థులకుఆర్లగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీసమన్వయకర్తఇరిగేలరాంపుల్లారెడ్డి బిఫారంఅందజేసినట్లు పోటీ చేస్తున్న అభ్యర్థులు తెలియజేశారు, ఈ సందర్భంగా జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ నాయకుల కన్నా జన సైనికులకు ఇచ్చిన అపూర్వ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునిజనసేన పార్టీ జెండాను దొర్నిపాడు మండలంలో ఎగరేస్తామని దొర్నిపాడు మండల జనసేన కార్యకర్తలు అభిమానులుఅన్నారు,

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామలింగస్వామి మృతి,,,,,

**బుట్టా శివ నీలకంఠ, ,,,,,**

**కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి సంతాపం,,,,**

నందవరం పల్లె వెలుగు అక్టోబర్ 27 నందవరం మండలం హాలహర్వి గ్రామానికి చెందిన





వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామలింగస్వామి ఈరోజు తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మరణవార్త పార్టీ నాయకులు, కార్యకర్తలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ విషయం తెలుసుకున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక భర్త, బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి హాలహర్వి గ్రామంలోని రామలింగస్వామి గారి నివాసానికి చేరుకున్నారు. ఆయన భౌతికకాయానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేషులు, గట్టు జయరాముడు, సావిత్రమ్మ, శాంతిరాజు, పుండుకుర దుబ్బన్న, కాసీం, ఈరప్ప, నరసింహులు తదితరులు పాల్గొని రామలింగస్వామి మృతికి సంతాపం తెలిపారు.

# 15 వ వార్డులో పబ్బతి ప్రభంజనం.

**● తన సేవా కార్యక్రమాలతో పట్టణంలో మంచి వ్యక్తిగా పేరు. ● ఆశీర్వదించండి, గెలిపించండి నినాదంతో ఇంటింటి ప్రచారం. ● పబ్బతి వేణుగోపాల్‌కు 15 వ వార్డు ప్రజలలో భారీ ఆదరణ. ● 15 వ వార్డులో భారీ మెజార్టీ దిశగా వికసిస్తున్న కమలం.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్ పట్టణంలో కరోనా మహమ్మారి కాలంలో లాక్ అవుట్ లో బీజేపి నాయకులు , పిఏవి గ్రూప్ చైర్మెన్ పబ్బతి వేణుగోపాల్ రెండవ రోజు నుండే భోజనాల పంపిణీ కార్యక్రమాన్ని మొదటిసారిగా మొదలిపెట్టి అందరికి ఆదర్శంగా నిలిచారు. అనంతరం కరోనా మహమ్మరి రెండు నెలలు పూర్తిగా తన సేవా కార్యక్రమాలతో పట్టణ ప్రజల ఆదరణ చూరగొన్నారు. దశాబ్ద కాలంగా పట్టణంలో ఎన్నో సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందచేస్తూ మనసున్న మంచి వ్యక్తిగా పబ్బతి వేణుగోపాల్ పేరు సంపాదించారు. పబ్బతి వేణుగోపాల్ మున్సిపల్ ఎన్నికలలో బీజేపి, జనసేన, తెలుగుదేశం కూటమి బీజేపి అభ్యర్థిగా పట్టణంలోని 15 వ వార్డు అభ్యర్థిగా బరిలో నిలిచారు. 2024 సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో నంద్యాలలో న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూఖ్ గెలుపులో కీలకపాత్ర పోషించాడు. దీంతో నంద్యాలలో మున్సిపాల్టీ చైర్మెన్ గా పబ్బతి వేణుగోపాల్ కు ఇస్తారని మంత్రి మాట ఇచ్చారని గత రెండున్నర సంవత్సరాలుగా పట్టణంలో ప్రతి నోట పుకారు షికార్లు చేశాయి. అనూహ్యంగా



మున్సిపల్ చైర్మెన్ బీసి జనరల్ కేటాయించడంతో గత పుష్కరకాలంకు పైగా బీజేపిలో వివిధ పదవులు నిర్వహించిన పబ్బతి వేణుగోపాల్ వెంటనే బీజేపి అభ్యర్థిగా 15 వ వార్డులో బరిలో నిలిచి అందరిని ఆశ్చర్యానికి గురి చేశారు. అంతే కాకుండా మంత్రి ఫరూఖ్, తనయులు ఎన్ ఎండి ఫిరోజ్, ఫయాజ్, బీజేపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు, శ్రీశైలం దేవస్థానం సభ్యుడు, సీనియర్ నాయకులు మేడా మురళీధర్, సీనియర్ బీజేపి నాయకులు 15 వవార్డు టీడిపి, జనసేన ముఖ్యనాయకులతో కలసి అట్టహాసంగా నామినేషన్ కార్యక్రమంను నిర్వహించడంతో పట్టణంలో అంతా చర్చనీయాంశంగా మారింది.

**ఆశీర్వదించండి . గెలిపించండి నినాదంతో ఇంటింటి ప్రచారం**

15 వ వార్డు బీజేపి, జనసేన, తెలుగుదేశం కూటమి బీజేపి అభ్యర్థిగా పబ్బతి వేణుగోపాల్ వార్డు కౌన్సిలర్‌గా నిలబడటంతో తమ వార్డులోనే నివాసం ఉండే మంచి వ్యక్తి అభ్యర్థిగా ఉండటం సంతోషంగా ఉందని వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా బీజేపి అభ్యర్థిగా మీ వార్డు మనిషిని.. మీ మనిషిని అంటూ పబ్బతి వేణుగోపాల్ ను ఆశీర్వదించండి, గెలిపించండి నినాదంతో చేస్తున్న ఇంటింటి ప్రచారంకు మంచి స్పందన వస్తుంది. ప్రతి ఒక్కరు ప్రచారంలో పబ్బతి వేణుగోపాల్ కు హారతి ఇచ్చి విజయ తిలకం దిద్ది కమలంకు ఓటు వేస్తాం వేయిస్తామంటూ భరోసాను ఇస్తున్నారు. దీంతో 15 వ వార్డులో పబ్బతి ప్రభంజనంతో కమలం గుర్తు భారీ మెజార్టీ దిశగా దూసుకెళ్తున్నదని అందరూ అనుకుంటున్నారు.

# 51వ వార్డులో పసుపు జెండా రెపరెపలు.

**తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి తాటికొండ విజయ, చైర్మన్ అభ్యర్థి బాబన్ సాహెబ్ గెలుపే లక్ష్యంగా ప్రచారం.**
**టీడీపీతోనే నందమూరి నగర్ అభివృద్ధి సాధ్యం 51 వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బుగ్గ రాముడు.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మున్సిపాలిటీ 51వ వార్డు నందమూరి నగర్‌లో





తెలుగుదేశం పార్టీ ప్రచార జోరు కొనసాగుతోంది. టీడీపీ సీనియర్ నాయకులు బుగ్గ రాముడు ఆధ్వర్యంలో 51వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తాటికొండ విజయ, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి డాక్టర్ బాబన్ సాహెబ్‌ల గెలుపును కాంక్షిస్తూ విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. పసుపు కండువాలు, జెండాలతో టీడీపీ శ్రేణులు, మహిళలు కాలనీ వీధుల్లో తిరుగుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. వార్డు ప్రగతికి టీడీపీ సర్కార్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈసందర్భంగా మీడియా ప్రతినిధులతో 51 వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బుగ్గ రాముడు మాట్లాడుతూ, నందమూరి నగర్ అభివృద్ధి టీడీపీ హయాంలోనే పరుగులు తీసిందని, భవిష్యత్తులోనూ సమగ్ర ప్రగతి సాధించేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం కుందు నదిపై భారీ బ్రిడ్జి నిర్మాణం, 80 ఫీట్ల రోడ్డు, పోలూరు వైపు డబుల్ రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు నందమూరి నగర్ పరిధిలో రెండు మినీ అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా మార్ట్ త్వరలోనే అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. పొదుపు మహిళల కోసం ప్రత్యేక బ్యాంకింగ్ సదుపాయం, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా కుట్టుమిషన్ల పంపిణీతో పాటు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి మహిళా సాధికారతకు బాటలు వేస్తామన్నారు. వార్డు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే టీడీపీ అభ్యర్థి తాటికొండ విజయకు, చైర్మన్ అభ్యర్థి డాక్టర్ బాబన్ సాహెబ్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన పిలుపునిచ్చారు.

**మీ సేవకురాలిగా ఉంటా కూటమి అభ్యర్థి తాటికొండ విజయ..**

అనంతరం అభ్యర్థి తాటికొండ విజయ మాట్లాడుతూ, వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని, కాలనీవాసులు తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి తనను కౌన్సిలర్‌గా గెలిపించాలని చేతులెత్తి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు...

# 51వ వార్డులో ఫ్యాన్ జోరు.

**-వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నాగమణి ముమ్మర ప్రచారం.**

**-అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు పిలుపు.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మున్సిపాలిటీ 51వ వార్డు పరిధిలోని నందమూరి నగర్‌లో ఎన్నికల ప్రచార పర్వం ఊపందుకుంది. వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో నిలిచిన అవ్వారి నాగమణి వార్డులో విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. పార్టీ నాయకులు, శ్రేణులతో కలిసి కాలనీలో కలియదిరుగుతూ ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

**ప్రజల సంక్షేమమే మా ధ్యేయం: నాగమణి**

ఈ సందర్భంగా అభ్యర్థి అవ్వారి నాగమణి మీడియాతో మాట్లాడుతూ, నందమూరి నగర్ ప్రజలు తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్





గుర్తుపై వేసి, వేయించి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అమీర్‌ను కూడా అఖండ మెజారిటీతో గెలిపించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి, సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొని అభ్యర్థికి మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. కాలనీవాసులు సైతం అభ్యర్థికి ఘన స్వాగతం పలికారు.

# కర్నూలు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-రెండేళ్లలో నగర అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టాం: మంత్రి టీజీ భరత్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజల ఆశీస్సులతో గెలిచి కర్నూలు నగర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. కర్నూలులోని ఆయన కార్యాలయంలో ఎంపీ బస్తీపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు గౌరు చరిత రెడ్డి, కే.ఈ శ్యాంబాబు, బొగ్గుల దస్తగిరి, మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల విజయ ప్రత్యూష తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. కర్నూలు నగరంలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని మెడికల్ కాలేజీ వద్ద రహదారి సమస్యను పరిష్కరించామని మంత్రి తెలిపారు. బళ్లారి చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామని, నగరంలో 900 కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు రూ.4 కోట్లతో ఔట్‌డోర్ స్టేడియాన్ని అభివృద్ధి చేస్తున్నామని, పార్కుల అభివృద్ధితో పాటు ప్రభుత్వ ఆస్పత్రుల భవనాలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీ తరహాలో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కొత్త ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. గడియారం ఆస్పత్రిని తిరిగి వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, గూడెం కొట్టాల ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పట్టాలు అందించామని పేర్కొన్నారు. బీసీ భవన్, కాపు భవన్, ఉర్దూ యూనివర్సిటీ అభివృద్ధికి కూడా సహకారం అందిస్తున్నామని తెలిపారు.

**పారిశ్రామిక పెట్టుబడులతో యువతకు ఉపాధి అవకాశాలు**

కర్నూలు జిల్లాకు భారీ పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఓర్వకల్లులో రూ.7,000 కోట్లతో జాక్సన్ పరిశ్రమను తీసుకొస్తున్నామని, అక్కడ మరిన్ని పరిశ్రమల ఏర్పాటుతో భారీ పెట్టుబడులు వచ్చేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రిలయన్స్ రెండో దశ ప్రాజెక్టుతో జిల్లాకు మరిన్ని పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గోల్డ్ మైన్, గ్రీన్‌కో ప్రాజెక్టులు జిల్లాకు రావడం పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. విశాఖపట్నంలోని డేటా సెంటర్ తరహాలో భారీ ప్రాజెక్టును కర్నూలుకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పత్తికొండలో టమాటా ప్రాసెసింగ్ యూనిట్‌ను త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పైలట్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభంతో యువతకు కొత్త అవకాశాలు లభిస్తాయని, ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పరిశ్రమల ఏర్పాటుకు తగిన ప్రోత్సాహం లభించలేదని విమర్శించారు.

**సంక్షేమ పథకాలతో ప్రజలకు అండ**

కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంక్షేమానికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని, అర్హులైన వారికి కొత్త పింఛన్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. మహిళల భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు.

**వైసీపీది అబద్ధాల ప్రచారం.. మాది అభివృద్ధి ఆలోచన**

వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలనే ఉద్దేశంతో అబద్ధాల ప్రచారం చేస్తున్నారని మంత్రి టీజీ భరత్ విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా రాజకీయ విమర్శలకే ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. వైసీపీ హయాంలో కర్నూలు జిల్లాకు ఎన్ని పరిశ్రమలు తీసుకొచ్చారో ఆ పార్టీ నేతలు సమాధానం చెప్పాలని



ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా రాజకీయ ప్రచారాలకే పరిమితం కావడం సరికాదని అన్నారు. తన ఎదుగుదలను వైసీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. కర్నూలులో జరిగిన హత్యలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

**కూటమి అభ్యర్థులను గెలిపించండి.. అభివృద్ధికి మద్దతు ఇవ్వండి**

కూటమిలో చిన్నచిన్న సమస్యలు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కర్నూలు నగరంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# కూటమి సంక్షేమ పాలనకే ప్రజల మద్దతు: టీడీపీ ఇంటింటి ప్రచారం

**- 48వ వార్డు మారుతీ నగర్‌లో జోరుగా సాగిన ఎన్నికల ప్రచారం**
**- టీడీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పాలనకే ప్రజలు పట్టం కడుతున్నారని టీడీపీ నాయకులు స్పష్టం చేశారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కల్లూరు మండలం 48వ వార్డు పరిధిలోని నాగుల కట్ట ఏరియా, మారుతీ నగర్‌లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు విస్తృత స్థాయి ఇంటింటి ప్రచారం నిర్వహించాయి. పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు, నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితా రెడ్డి ఆదేశాల మేరకు.. ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ఆధ్వర్యంలో ఈ ప్రచార కార్యక్రమం కొనసాగింది. పార్టీ శ్రేణులు ప్రతి ఇంటికీ వెళ్లి 'చెప్పాం... చేస్తున్నాం...' నినాదంతో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాల ప్రయోజనాలను, సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కర్నూలు సమగ్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల విజయ ప్రత్యూష, 48వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి సుతారు రాఘవేంద్ర, 49వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి బి. శివ పార్వతిలకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. వార్డు ప్రజల నుంచి ప్రచారానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు కె. శివ, 11వ క్లస్టర్ కో-కన్వీనర్ కాసాని మహేష్ గౌడ్, 48వ వార్డు ఇన్‌ఛార్జ్ నాగేశ్వరరావు, సీనియర్ కార్యకర్తలు ఇమ్మనియల్, చిన్న మస్తాన్ భాషా, ఎం. కృష్ణ, పెద్ద మాధవస్వామి, బసవరాజు, మధు, భూపాల్, ప్రకాష్, సుంకాచారి, రాఘవేంద్ర, ఎన్టీఆర్ నగర్ సోమన్న, రఘు, సత్యనారాయణ, విష్ణు, శివతేజ, తలారి శివ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్టోబర్ 30న 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ: కలెక్టర్ డా. ఏ. సిరి




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో సాధారణంగా ప్రతి నెలా 1వ తేదీన అందజేసే 'ఎన్టీఆర్ భరోసా' సామాజిక భద్రతా పింఛన్లను ఈసారి అక్టోబర్ 30వ తేదీనే పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, ఐఏఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న పట్టణ స్థానిక సంస్థలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముందస్తు అనుమతితో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు పింఛన్ల పంపిణీకి అవసరమైన నగదును అక్టోబర్ 29వ తేదీనే బ్యాంకుల నుంచి విత్‌డ్రా చేసుకోవాలని సంబంధిత డీఆర్‌డీఏ, మండల, మున్సిపల్ మరియు గ్రామ స్థాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 30న పంపిణీ చేయగా ఏవైనా పింఛన్లు మిగిలిపోతే, వాటిని నవంబర్ 4, 5 తేదీలలో లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లాలోని ఎన్టీఆర్ భరోసా పింఛను లబ్ధిదారులందరూ ఈ మార్పును గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు.

# 'అర్నబ్' తుఫాను ముప్పు: కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**అత్యవసర సహాయం కోసం 08518--277305 నంబర్‌కు ఫోన్ చేయండి**

**ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ డా. ఏ. సిరి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో 'అర్నబ్' తుఫాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం




పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు, ప్రజలకు తక్షణ సాయం అందించేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.
రాబోయే రెండు రోజుల పాటు జిల్లావ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. తుఫాను కారణంగా భారీ వర్షాలు కురిసినా లేదా ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తినా ప్రజలు వెంటనే 08518--277305 నంబరును సంప్రదించి సమాచారం అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

# లయన్స్ సేవా సంస్థ, ఐ ఎమ్ ఏ ఆధ్వర్యంలో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నిరోధక వాక్సిన్ కార్యక్రమం.

**-నంద్యాల ఐ.ఎమ్.ఏ. మహిళా వైద్యుల విభాగం పర్యవేక్షణలో నిర్వహణ.**
**-లయన్స్ అంతర్జాతీయ సంస్థ, స్థానిక మహిళా వైద్యుల ఆర్థిక సహకారంతో ఉచిత హెచ్.పి.వి. వాక్సిన్.**
**-హెచ్.పి.వి.వాక్సిన్ కోసం అంతర్జాతీయ లయన్స్ సంస్థ మ్యాచింగ్ నిధులు మంజూరు: లయన్స్ జిల్లా గవర్నర్ విరూపాక్ష రెడ్డి.**




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల లయన్స్ క్లబ్,నంద్యాల ఐ.ఎమ్.ఏ. మహిళా వైద్యుల విభాగం ఆధ్వర్యంలో మంగళ వారం, మధు చిన్న పిల్లల ఆసుపత్రి నిర్వహణ లో , ఆసుపత్రి ప్రాంగణంలో బాలికలు,మహిళలకు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నిరోధక వాక్సిన్ కార్యక్రమం నిర్వహించారు.
లయన్స్ క్లబ్ సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మరియు ఐ.ఎమ్.ఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ సేవా సంస్థ జిల్లా గవర్నర్ విరూపాక్ష రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని 100 వ్యాక్సిన్ డోసులు మహిళా వైద్యుల విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, కార్య దర్శి డాక్టర్ సునీత, గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ నర్మద, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ వసుధ లకు అంద చేశారు.
ఈ సందర్భంగా విరూపాక్ష రెడ్డి, డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల ఐ.ఎమ్.ఏ. మహిళా వైద్యుల ఆర్థిక సహకారంతో, అంతర్జాతీయ లయన్స్ సంస్థ మ్యాచింగ్ నిధులతో సీరం ఇండియా, పూణే సంస్థ నుండి రాయితీ తో కొనుగోలు చేసిన హెచ్.పి.వి.వాక్సిన్ లు వంద డోసులు అంద చేశామని, తదుపరి రెండవ, మూడవ డోసులు ఇచ్చే సమయంలో వాటికి తగినన్ని వాక్సిన్ లు ఇవ్వడం జరుగుతుందన్నారు.
డాక్టర్ మాధవి మాట్లాడతూ 9 నుండి 15 సంవత్సరాల వయసు లో ఉన్న బాలికలకు మూడు డోసులు,15 నుంచి 25 సంవత్సరాల మహిళ లకు రెండు డోసులు వాక్సిన్ ఇవ్వడం ద్వారా మహిళకు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ భవిష్యత్ లో రాకుండా నిరోధించ వచ్చని అన్నారు. నంద్యాల మహిళా వైద్యుల విభాగం ద్వారా విడతల వారీగా వీలైనంత మంది బాలికలకు ఈ వాక్సిన్ ను లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ మ్యాచింగ్ నిధులతో ఇవ్వడం జరుగుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో లయన్స్ సేవా సంస్థ ఆంధ్ర ప్రదేశ్ మాజీ చైర్మన్ ఎ.వి.ఆర్.ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ నంద్యాల మహిళా వైద్యుల విభాగం సేవలు ప్రశంసనీయమని అభినందించారు.
ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సందీప్,మేడా చంద్రశేఖర్, కోశాధికారి సురేష్, రీజియన్ చైర్మన్ నిజాముద్దీన్, జోనల్ చైర్మన్ సోమేశుల నాగరాజు, జిల్లా లయన్స్ క్యాబినెట్ కార్యదర్శి హనుమేష్ రెడ్డి, జిల్లా లయన్స్ జిల్లా చైర్మన్ శ్రీనివాసులు, సీనియర్ సభ్యులు ఆంజనేయులు గుప్తా, గోళ్ళ సుదర్శనం,మామిళ్ళ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ జ్ఞానాభరణం మృతి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 27: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామ మాజీ సర్పంచ్ జ్ఞానాభరణం (81) మంగళవారం ఉదయం మృతి చెందారు. గత కొద్ది కాలం నుండి వయోభారంతో ఇబ్బంది పడుతున్న జ్ఞానాభరణం చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. చికిత్స పొందుతూ నేడు మృతి చెందారు. జ్ఞానాభరణం వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏ కోడూరు గ్రామ సర్పంచిగా పనిచేశారు. గ్రామాభివృద్ధి విషయంలో ఎనలేని కృషి చేశారు. ఆయన మృతి పట్ల వైసిపి నాయకులు, గ్రామ ప్రజలు విచారం ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.

# 10వ వార్డులో రాజీవ్ రెడ్డి పర్యటన,,,,,

### జగన్ అన్న సంక్షేమ పాలనపై ప్రజల్లో చర్చ,,,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 27 ఎమ్మిగనూరు పట్టణంలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల



ప్రచారం జోరుగా సాగుతోంది. వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి 10వ వార్డులో పర్యటించి, వార్డు అభ్యర్థి ముంతాజ్ ని, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి డాక్టర్ కె.ఎస్. రఘు ని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సభ్యులు బనవాసి బసి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, వైఎస్సార్ చేయూత, రైతు భరోసా, ఆసరా వంటి సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రజలకు అందించిన సహాయాన్ని గుర్తుచేశారు. పేద కుటుంబాల



సంక్షేమం, విద్యార్థుల చదువులు, రైతుల భరోసా, మహిళల ఆర్థిక సాధికారతకు అప్పటి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని వివరించారు. మరోవైపు, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎంతవరకు అమలు చేసిందో ప్రజలు ప్రశ్నించాలని, సూపర్ సిక్స్ హామీల అమలు, పెరిగిన నిత్యావసర ధరలు, నిరుద్యోగ సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఎర్రకోట రాజీవ్ రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రజల వద్దకు వెళ్లి, సంక్షేమ పాలనకు మరియు ప్రస్తుత పాలనకు మధ్య ఉన్న తేడాలను వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. ప్రజల సంక్షేమమే నిజమైన పాలనకు కొలమానం.. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడమే పాలకుల బాధ్యత 10వ వార్డు అభ్యర్థి ముంతాజ్ కి, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి డాక్టర్ కె.ఎస్. రఘు కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రజలను కోరారు

# పాణ్యం మండలంలో ఊపందుకున్న జడ్పిటిసి.. ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం..

### గ్రామాల్లో అభ్యర్థుల సందడి..గెలుపే లక్ష్యంగా ఇంటింటికీ ప్రచారం..

పాణ్యం అక్టోబర్ 27 పల్లె వెలుగు మండలంలో ఎంపీటీసీ నామినేషన్ల ఉపసంహరణ



ప్రక్రియ ముగియడంతో ఎన్నికల సందడి మొదలైంది. మండలంలోని 14 ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ప్రచార బాట పట్టారు. టీడీపీ, వైఎస్సార్‌సీపీ నాయకులు గ్రామాల్లో పర్యటిస్తూ ఓటర్లను కలుస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి తమకు మద్దతు ఇవ్వాలని కోరుతూ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. అభ్యర్థులు, పార్టీ నాయకులు గ్రామాల్లో తిరుగుతుండటంతో ఎక్కడ చూసినా ఎన్నికల చర్చలు కనిపిస్తున్నాయి. టీ దుకాణాలు, గ్రామ కూడళ్లు, వీధుల్లో ఎన్నికల గురించి ప్రజలు మాట్లాడుకుంటున్నారు. అభ్యర్థులు తమ ప్రచార వ్యూహాలకు పదును పెడుతుండగా, గ్రామాల్లో రాజకీయ వాతావరణం క్రమంగా వేడెక్కుతోంది. నామినేషన్ల ఉపసంహరణతో మొదలైన ఈ హడావుడి రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంది.

# యాగంటి దేవస్థానం నందు ముగిసిన వేలం పాటలు

బనగానపల్లె, అక్టోబర్ 27,పల్లెవెలుగు మండలం లోని యాగంటి ఉమామహేశ్వర స్వామి



దేవస్థానం నందు 27-10-2026 న జరిగిన బహిరంగ వేలము నందు 13-11-2026 నుండి 12-11-2027 వరకు తలనీలాలు పోగు చేసుకొను హక్కు కొరకు చాగలమర్రి గ్రామానికి చెందిన ఆర్ సుమంజలి ? 2, 54,000 /- లకు హక్కులు దక్కించుకున్నారు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు కొరకు డిపాజిట్ కట్టుటకు ఎవరూ రానందున బహిరంగ వేలము వాయిదా వేయబడినది. ఈ వేలము పాట కార్యక్రమము నందు కార్యనిర్వహణాధికారి డి. పాండురంగారెడ్డి చైర్మన్ బండి మౌళేశ్వర్ రెడ్డి, పర్యవేక్షకులు బ్రహ్మానంద రెడ్డి,పాలకమండలి సభ్యులు సురేష్,లక్ష్మి రెడ్డి, కుమార్ రెడ్డి ఆలయ అర్చకులు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగినది స్వామివారి సేవలో డి.పాండురంగారెడ్డి సహాయ కమిషనర్ ఉ జె వి ఓ కార్యనిర్వాహణాధికారి మరియు ఆలయ చైర్మన్ బండి మౌలీశ్వర రెడ్డి మరియు సభ్యులు

# ప్రజా సేవే నా లక్ష్యం!

## జడ్పిటిసి అభ్యర్థి తాతిరెడ్డి తులసిరెడ్డి

*"జిల్లా ప్రాదేశిక సభ్యుల ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో బండి ఆత్మకూరు మండలానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తాతిరెడ్డి తులసి రెడ్డిని పార్టీ అధిష్ఠానం నియమించింది. ఈ మేరకు పార్టీ నుండి బీ ఫారం అందుకున్న తులసి రెడ్డి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి బి ఫారం ను సమర్పించారు. న్యాయవాదిగా, రాజకీయవేత్తగా, రైతు శ్రేయోభిలాషిగా, ఎన్నో సామాజిక సేవలందిస్తున్న తులసి రెడ్డి రాజకీయ ప్రజాక్షేత్రంలోకి అడుగు పెడుతున్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల అండదండలతో ఈ ఎన్నికల్లో గెలుపు సాధిస్తానన్న ధీమాతో ఉన్నారు. తులసి రెడ్డి రాజకీయ ఆరంగ్రేటం, రాజకీయ అనుభవాలను గురించి వివరాల్లోకి వెళితే..."*



బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 27: నంద్యాల కర్నూల్ జిల్లాలలో సీనియర్ న్యాయవాదిగా తులసి రెడ్డి పేరు ప్రఖ్యాతులు గడించారు. చిన్నతనం నుండి చురుకైన కార్యకర్తగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ వచ్చారు. ప్రజాసేవను తులసి రెడ్డి హృదయంలో అంతర్భాగంగా మలుచుకున్నారు. నిరంతర కృషి వల్లే అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర స్థాయికి ఎదిగారు. అవిశ్రాంత పరిశ్రమ ప్రజలతో ఆత్మీయ సంబంధాలు నేర్పడమే తులసి రెడ్డి ప్రధాన బలాలు. ఈ లక్షణాల వల్ల నంద్యాల పట్టణంతోపాటు పరిసర గ్రామాలలో విశేషమైన గుర్తింపు పొందారు. తెలుగుదేశం పార్టీలో చేరిన నాటి నుంచి పార్టీ నిర్దేశించిన ప్రతి కార్యచరణను నిబద్ధతతో అమలు చేస్తూ వచ్చారు. పార్టీ పట్ల తులసి రెడ్డికి ఉన్న అంకిత భవాని గుర్తించి నాయకత్వం గతంలో రాష్ట్ర కార్యదర్శిగా నియమించింది. ప్రస్తుతం ఏపీ మార్కెట్ డైరెక్టర్ లలో ఒకరిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి హోదాలో ఉరవకొండ నియోజకవర్గానికి తదనంతరం గుంతకల్లు నియోజకవర్గం పనిచేశారు. నరసరావుపేటలో జరిగిన ప్రధానమంత్రి మోదీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులను పెద్ద ఎత్తున సమీకరించడంలో అలుపెరుగని కృషి చేశారు. విద్యార్థి దశ నుంచి 2000 సంవత్సరం వరకు టిడిపికి బలమైన మద్దతుదారుడుగా పనిచేశారు. స్థానిక రాజకీయ పరిణామాల దృశ్య శిల్ప మోహన్ రెడ్డి ,శిల్పా చక్రపాణి రెడ్డి లకు మద్దతు ఇచ్చారు. 2014 కంటే ముందుగా నంద్యాల శ్రీశైలం నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసిన శిల్పా సోదరుల విజయానికి మద్దతుగా పనిచేశారు. 2014లో కర్నూలు జిల్లా టిడిపి లీగల్ సేల్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి పార్టీకి విశేష సేవలు అందించారు. నంద్యాల మండలం ఎన్ కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గా ఐదు సంవత్సరాలు పనిచేశారు. తులసి రెడ్డి సతీమణి టి లక్ష్మి కూడా కొత్తపల్లి గ్రామ సర్పంచ్గా ఐదు సంవత్సరాలు సేవలందించారు. ప్రముఖ న్యాయవాదిగా అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు. అణగారిన వర్గాలు బాధితులకు ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా న్యాయపరంగా అన్న నిలుస్తూ వారి హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు. 2014 నుండి పోలీస్ విభాగంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ సివిల్ క్రిమినల్ కేసుల్లో ఇబ్బందులు పడుతున్న కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా నిలిచారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తూ పోలింగ్ ఏజెంట్లను సమీకరించడం వారికి బాధ్యతలను వివరించి మార్గ నిర్దేశం చేయడం ద్వారా నంద్యాల శ్రీశైలం నియోజకవర్గం పోలింగ్ ప్రక్రియలో కార్యకర్తలు క్రియాశీలకంగా ఉండేలా కృషి చేశారు. శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని బండి ఆత్మకూరు, మహానంది, వెలుగోడు మండలాలతో పాటు నంద్యాల రూరల్ ,గోస్పాడు మండలం ,నంద్యాల అర్బన్ ప్రజలతో సన్నిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. ప్రజలతో విశ్వత సంబంధాలు కలిగి ఉండి



జనతా సేవా సమితి అనే రిజిస్టర్ స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా పేద ప్రజలకు నిరంతర సేవా కార్యక్రమాలు అందిస్తున్నారు. నంద్యాల పట్టణ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే ముస్లిం మైనార్టీలతోపాటు ఇతర అన్ని వర్గాల ప్రజలతోనూ చక్కటి ఆత్మీయ సంబంధాలు కలిగి ఉన్నారు. ప్రజలను ఆకట్టుకొని వారితో మమేకమయ్యే నైపుణ్యాన్ని సంపాదించుకున్నారు. గతంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. ప్రస్తుతం ఏపీ మార్కెట్ డైరెక్టర్ గా ఉంటూ నంద్యాల జిల్లాలోని టిడిపి కార్యకర్తలకు ఎల్లవేళలా వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. జిల్లాలోని రైతులతో సత్సంబంధాలు నేర్పుతూ రైతు సమాజానికి విశేష సేవలు అందించి వారి గుండెల్లో గౌరవప్రదమైన స్థానాన్ని పొందారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో ఉరవకొండ గుంతకల్లు నియోజకవర్గాలకు ఎన్నికల పరిశీలకుడిగా వ్యవహరించారు. రాజకీయ ప్రస్థానంలో తులసి రెడ్డి పనితీరు ప్రజలతో ఉన్న అనుబంధం పేదలకు చేసిన సేవలను గుర్తించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించింది. దీనిని స్ఫూర్తిగా తీసుకొని కుగ్రామం మొదలుకొని అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రం వరకు జిల్లాలోని టిడిపి నాయకులు అందరితోనూ సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తులసి రెడ్డి ఆశాభావంతో ఉన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి చేరేలా చేయడంలో ముఖ్యపాత్ర వహించారు. శ్రీశైలం నంద్యాల నియోజకవర్గాల్లో టిడిపి అభ్యర్థులకు గెలుపు కోసం తనవంతుగా శాయ శక్తుల కృషిచేసి రాష్ట్రస్థాయి నాయకుల నుండి ప్రశంసలు పొందారు. ఈ నేపథ్యంలో బండి ఆత్మకూర్ మండలం నుండి జడ్పిటిసి స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో కి దూకుతున్నారు. బండి ఆత్మకూరు మండల ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, తనపట్ల, విధేయత చూపించి పెద్ద మెజార్టీతో గెలిపించి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని తాతిరెడ్డి తులసి రెడ్డి మండల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

### పార్టీ నాయకులతో తులసి రెడ్డి ఆత్మీయ సమావేశం

బండి ఆత్మకూరు మండలం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా జడ్పిటిసి స్థానానికి పోటీ చేస్తున్న తాతిరెడ్డి తులసిరెడ్డి పార్టీ నాయకులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. మంగళవారం సాయంత్రం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉన్న క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు, పార్టీ శ్రేయోభిలాషులతో సమావేశం నిర్వహించారు. జెడ్పిటిసి అభ్యర్థిగా ఎన్నికల కురుక్షేత్రంలో అడుగుపెడుతున్న తనకు పార్టీ శ్రేణులు అందరూ సహకరించి తన గెలుపునకు అందరూ కృషి చేయాలని తులసి రెడ్డి అభ్యర్థించారు.

# ఎమ్మిగనూరులో ఫ్యాను ప్రభంజనం,,,,,

### జగన్ అన్న అభ్యర్థులకే మా ఓటు అంటున్న మహిళలు

ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 27 ఎమ్మిగనూరు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జోరు పెంచింది. వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి నాయకత్వంలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి డాక్టర్ కే.ఎస్. రఘు తో పాటు 14వ వార్డు అభ్యర్థి చంద్రశేఖర్ రెడ్డి, 17వ వార్డు అభ్యర్థి యూకే వంశీ, 36వ వార్డు అభ్యర్థి యూబీ జహానవి గార్లకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



### పెరిగిన ధరలపై ప్రజాగ్రహం.. ఫ్యాను గుర్తుకే మా ఓటు

పెరిగిపోతున్న నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలతో సామాన్య కుటుంబాల జీవనం భారంగా మారిందని వార్డు ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీ ఖర్చులు పెరిగిపోవడంతో కుటుంబాలను నెట్టుకురావడం కష్టంగా ఉందని మహిళలు వాపోయారు.

ఈ సందర్భంగా మహిళలు తమ నిర్ణయాన్ని స్పష్టంగా ప్రకటిస్తూ.. "ఈసారి మా ఓటు ఫ్యాను గుర్తుకే.. జగన్ అన్న నిలబెట్టిన అభ్యర్థులకే ఓటు వేసి తీరుతాం" అని గట్టిగా చెప్పినట్లు ప్రచారంలో పేర్కొన్నారు.

### రాష్ట్ర ఎస్ఈసీ సభ్యులు బి.ఆర్. బసి రెడ్డి ప్రసంగం

ఈ సందర్భంగా ఎస్ఈసీ సభ్యులు బి.ఆర్. బసి రెడ్డి గారు మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలు కేవలం పదవుల కోసం జరిగేవి కావని, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశమని పేర్కొన్నారు. పెరిగిన నిత్యావసర ధరలతో సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు.

ఎమ్మిగనూరులో ఫ్యాను జోరు.. ప్రజల గొంతుక వైఎస్సార్‌సీపీ

ప్రజల సమస్యలను ప్రస్తావిస్తూ, మహిళలతో మమేకమవుతూ సాగిన ప్రచారంలో రాజీవ్ రెడ్డి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. పెరిగిన ధరలు, సామాన్యుల జీవన కష్టాలు ఎన్నికల ప్రచారంలో ప్రధాన చర్చాంశాలుగా నిలిచాయి.

## గుడ్డు పోయింది.. సార్ల పొట్టలోకి పోయింది!

# - నందవరం హైస్కూల్ లో పిల్లల గుడ్లు మాయం

**కోడిగుడ్లు మింగిన ఉపాధ్యాయులు - స్టాఫ్ రూంలోనే ఎగ్ పార్టీ - ఫోటోలతో బట్టబయలు**

**పిల్లల నోటి కాడ గుడ్డు లాగేసిన సార్లు - చంద్రబాబు, లోకేష్ సర్కార్ పథకానికి తూట్లు**

**ప్రాణి=X స్కూల్ లోనే దోపిడీ - ఖ-ణXూజు: 28210401606 స్కూల్ లో గుడ్ల గోల్ మాల్,,,,**

**ఇంచార్జి హెచ్ఎం జి. చంద్రశేఖర్ స్కూల్ లో దారుణం ,,,,,**

**పర్యవేక్షణ లోపంపై అనుమానం,,,,**

**విద్యార్థుల పౌష్టికాహారం సార్ల పొట్టలోకి ,,,,,**

**తల్లిదండ్రుల ఆగ్రహం చర్యలు తప్పవు,,,,,**

**నందవరం హైస్కూల్ ఘటనపై ఏపీ ప్రభుత్వం ఆలోచించాలి డి ఈ ఓ కలెక్టర్ స్పందించాలి, ,,,,**

నందవరం పల్లె వెలుగు అక్టోబర్ 27 కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు నియోజకవర్గం, నందవరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (్రాణి, ఖ-ణXూజు కోడ్ : 28210401606, పీఎం శ్రీ స్కూల్ , స్థాపితం 1962, 6 నుండి 10వ తరగతి వరకు) దారుణం వెలుగులోకి వచ్చింది. ఈ స్కూల్ కు ప్రస్తుతం ఇంచార్జి హెడ్ మాస్టర్ గా జి. చంద్రశేఖర్ ఉన్నారు. ఈ స్కూల్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇస్తున్న మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్లు పిల్లలకు అందకుండా ఉపాధ్యాయులే తింటున్నారనే ఆరోపణలు సంచలనంగా మారాయి.

ఈ ఆరోపణలకు సంబంధించి మా దగ్గరకు పక్కా ఫోటో సాక్ష్యాలు వచ్చాయి. మధ్యాహ్నం పిల్లలకు భోజనం పెట్టిన తర్వాత, వంట గది నుండి ఒక స్టీల్ ప్లేటు నిండా 15 నుండి 20 గుడ్లను నేరుగా స్టాఫ్ రూంలోకి తీసుకువెళ్తున్నారు. అక్కడ టేబుల్ మీద పెట్టుకుని ఒక ఉపాధ్యాయుడు గుడ్డు వలుస్తుండగా, మరో ఫోటోలో టేబుల్ మీద ప్లేటు నిండా గుడ్లు, పక్కనే గుడ్డు పెంకులు, ప్లాస్టిక్ కవర్లు పడి ఉన్న దృశ్యం స్పష్టంగా కనిపిస్తోంది.

ఇది ఒక రోజు జరిగిన పొరపాటు కాదని, ప్రతీ






గుడ్డు పెట్టే రోజు ఇదే తంతు నడుస్తోందని విద్యార్థులు, తల్లిదండ్రులు వాపోతున్నారు. పిల్లలు ఇంటికి వెళ్లి అమ్మా మాకు ఈ రోజు గుడ్డు పెట్టలేదు, సార్లు తీసుకున్నారు అని చెబుతుంటే తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.

ఈ స్కూల్ లో చదివే వారిలో 90% మంది ఎస్సీ, ఎస్ టి , బీసీ , మైనారిటీ పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులే. ఇంట్లో రోజూ గుడ్డు కొనుక్కోలేని పిల్లలు, ప్రభుత్వం పెట్టే గుడ్డు మీదనే ఆశతో ఉంటారు. ఎదిగే వయస్సులో ఉన్న 6 నుండి 10వ తరగతి పిల్లలకు ప్రోటీన్ చాలా అవసరం. అలాంటి పిల్లల నోటి దగ్గర గుడ్డు కొట్టేసి తినడం అంటే ఇది కేవలం దొంగతనం కాదు, పిల్లల ఆరోగ్యంతో, వారి హక్కులతో ఆటలాడటమే అని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ స్కూల్ కు ఇంచార్జి హెచ్ యం గా ఉన్న జి. చంద్రశేఖర్ సార్ కళ్ల ముందే స్టాఫ్ రూంలో ఈ ఎగ్ పార్టీ జరుగుతున్నా, ఆయన ఎందుకు అడ్డుకోవడం లేదు అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. ఆయన కూడా స్టాఫ్ రూంలోనే ఉంటూ, ఇదంతా చూస్తూ మౌనంగా ఉండటం వెనుక ఆంతర్యం ఏమిటి? ఆయనకు కూడా ఇందులో భాగం ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పీఎం ్రాణి=X స్కూల్ అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా నిధులు ఇచ్చే మోడల్ స్కూల్. అలాంటి స్కూల్ లోనే ఇలా జరిగితే, మిగతా స్కూళ్లలో పరిస్థితి ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి, పేద పిల్లలకు మంచి విద్య, మంచి భోజనం అందించాలని ఎంతో కష్టపడుతుంటే, క్షేత్ర స్థాయిలో కొందరు ఉపాధ్యాయులు చేస్తున్న ఇలాంటి పనులు టీడీపీ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నాయి. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పిల్లలకు గుడ్లు ఇస్తుంటే, మధ్యలోనే తినేయడం అంటే ప్రభుత్వాన్ని మోసం చేయడమే.

కావున జిల్లా కలెక్టర్, డి ఈ ఓ , యం ఈ ఓ అధికారులు వెంటనే ఈ స్కూల్ పై ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఆకస్మిక తనిఖీ చేయాలని, మధ్యాహ్న భోజన రిజిస్టర్, గుడ్ల స్టాక్ రిజిస్టర్, బిల్లులు, పిల్లల హాజరు రిజిస్టర్ అన్నీ సీజ్ చేసి గత 6 నెలల లెక్కలు తీయాలని, విద్యార్థులను, వంట మనుషులను విడివిడిగా విచారించాలని, ఫోటోలలో ఉన్న ఉపాధ్యాయులను గుర్తించి సస్పెండ్ చేయాలని, పర్యవేక్షణ లోపం చేసిన ఇంచార్జి హెచ్ యం జి. చంద్రశేఖర్ పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఈ ఘటనను రాష్ట్రానికి ఒక ఉదాహరణగా తీసుకుని జిల్లా మొత్తం అన్ని స్కూళ్లలో తనిఖీలు చేయాలని, ఉపాధ్యాయులపై చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం ఆగదని తల్లిదండ్రులు హెచ్చరిస్తున్నారు. ఇది కేవలం గుడ్డు సమస్య కాదు, పేద పిల్లల హక్కుల సమస్య, ఏపీ ప్రభుత్వ ప్రతిష్ట సమస్య. దీనిపై ఏపీ ప్రభుత్వం, ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే ఆలోచన చేసి న్యాయం చేయాలని కోరుతున్నారు.

# స్థానిక సమరానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల భద్రతపై రాజీపడొద్దు**

**సిల్వర్ జూబ్లీ, బాలుర డిగ్రీ కళాశాలల్లో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ డా. ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో స్థానిక సంస్థల



ఎన్నికల నిర్వహణకు ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కర్నూలు నగరంలోని ప్రభుత్వ సిల్వర్ జూబ్లీ కళాశాల, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలల్లో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లు, రిసెప్షన్ కేంద్రాలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌లతో కలిసి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సిల్వర్ జూబ్లీ కళాశాలలో కర్నూలు రూరల్, గూడూరు, ఓర్వకల్లు, కృష్ణగిరి మండలాలకు సంబంధించి.. అలాగే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో కోడుమూరు, సి.బెలగల్, కల్లూరు, వెల్దుర్తి మండలాలకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయా కళాశాలల్లోని గ్రౌండ్, మొదటి అంతస్తులలో ఎన్నికల సామగ్రి భద్రపరిచే గదులను పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. విధుల నిర్వహణకు వచ్చే సిబ్బంది, ఏజెంట్ల రాకపోకలకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు (ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లు), పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, అధికారులు సమన్వయంతో ఎన్నికలను ప్రశాంతంగా ముగించాలని స్పష్టం చేశారు.

కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు: ఎస్పీ విక్రాంత్ పాటిల్ జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి జిల్లాలోని అన్ని కేంద్రాల వద్ద భారీ పోలీసు భద్రతను ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, పరిస్థితులను ఎప్పటికప్పుడు నిఘా ద్వారా పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లకు నిర్దేశించిన మార్గాల ద్వారానే ప్రవేశం ఉంటుందని, రెవెన్యూ-పోలీస్ యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో సుధాకర్ రెడ్డి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, తహశీల్దార్లు వెంకట రమేష్ బాబు, ఆంజనేయులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వార్డులు అభివృద్ధి చెందాలంటే కూటమి కి ఓటు వేయాలి.. ఎంపీ బస్తిపాటి నాగరాజు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్రంలో కూటమి



ప్రభుత్వం అభివృద్ధి మరియు సంక్షేమం రెండింటికీ సమాన ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తోందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు... కార్పొరేషన్ పరిధిలోని 51,52 వార్డుల్లో కోడుమూరు ఎం.ఎల్.ఏ బొగ్గుల దస్తగిరితో కలిసి ఆయన విస్తృతంగా మున్సిపల్ ఎన్నికల ప్రచారాలు నిర్వహించారు.. ప్రచారాల్లో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ టీడీపీ మేయర్ అభ్యర్థి విజయ ప్రత్యూష, కార్పొరేటర్ అభ్యర్థులు ఓబులేసు, రమేష్ లను గెలిపించాలని ఎంపీ ఓటర్లను కోరారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నారన్నారు.. మున్సిపల్ వార్డులు అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలన్నారు..ఈ కార్యక్రమంలో కూటమి మేయర్ అభ్యర్థి విజయ ప్రత్యూష, కార్పొరేటర్ అభ్యర్థులు ఓబులేసు, రమేష్, 51,52,53,54 వార్డుల క్లస్టర్ ఇంచార్జి నాగ మధు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## శ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారి ని దర్శించుకున్న

## శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు శ్రీరాములు

దొర్నిపాడు అక్టోబర్ 27 పల్లె వెలుగు న్యూస్ ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన శంకర్,లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం దొర్నిపాడు మండలం పరిధిలో గల గోవిందినే గ్రామంలో పెద్దమ్మతల్లి అమ్మవారి పూజా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం రజక, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యుడు శ్రీరాములు హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు, సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో గోస్పాడు మండల ఉపాధ్యక్షుడు పెద్దమదిలేటి,చిన్నమదిలేటి,నడిపి సుబ్బరాయుడు,చిన్న నాగయ్య,నాగేషు,సుబ్బరాయుడు,నాగభూషణం,సుమంత్,సునీల్, ఎర్రన్న తదితర రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# చెట్టును ఢీకొట్టి పల్టీ కొట్టిన కారు: ఒకరు దుర్మరణం, ముగ్గురికి తీవ్ర గాయాలు

**హైవేపై ఘోర ప్రమాదం.. డ్రైవింగ్ చేసిన కుమారుడిపై కేసు నమోదు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం చోటుచేసుకున్న



ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ నుంచి అనంతపురం వైపు వెళ్తున్న కారు (నెంబర్ ్రూ28దీఔ7038) ఉదయం సుమారు 8:45 గంటల సమయంలో కల్పపాల్ పంజాబీ దాబా దాటిన తర్వాత, శిల హోటల్ సమీపంలో అదుపు తప్పింది. వేగంగా వెళు ్తన్న కారు హైవే రోడ్డు పైనుంచి పక్కకు దూసుకెళ్లి సమీపంలోని ఓ చెట్టును బలంగా ఢీకొట్టి పల్టీ కొట్టింది.

ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న దాసరి నారాయణ తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వాహనంలో ఉన్న ఆయన భార్య దాసరి నాగేశ్వరి, తల్లి లక్ష్మీదేవి, అలాగే కారు నడుపుతున్న కుమారుడు దాసరి ధీరజ్‌లకు తీవ్ర రక్తగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు, పోలీసులు క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.

ఘటనపై మృతుడి భార్య నాగేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ప్రమాద సమయంలో కారు నడిపిన కుమారుడు దాసరి ధీరజ్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా క్షేత్రంలో తేల్చుకుందాం

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు



వేసిన అభ్యర్థులు ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుందామని సవాలు విసిరారు. మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం లోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిటిసి నామినేషన్ల ఉపసంహరణ ముగిసేసరికి 31 మంది బరిలో ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి ఎస్ అబ్దుల్ రెహమాన్ పేర్కొన్నారు. 24 మంది ఉపసంహరణ చేసుకున్నారన్నారు. టిడిపి -10, వైఎస్ఆర్సిపి -11, జనసేన-2, స్వతంత్ర -6, బిజెపి-1 సిపిఐ -1 అభ్యర్థులు ఎన్నికల బరిలో దిగనున్నారు. విరికి సంబంధించిన గుర్తులను రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. అధికార పార్టీ అభ్యర్థులకు అధికారిక గుర్తింపు లతోపాటు, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులను కేటాయించారు. మండలంలో ఎంపీటీసీ నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ప్రశాంతంగా ముగియడంతో, ఇకపై గ్రామస్థాయిలో రాజకీయ ప్రచారం మరింత ఊపందుకోనుంది.

## వైస్సార్సీపీ ఎంపీటీసీ గా ఏకగ్రీవంగా ఎన్నికయిన శేఖర్ గౌడ్

బనగానపల్లె, అక్టోబర్ 27,పల్లెవెలుగు మండలంలోని నందవరం గ్రామ బీసీ యువ నాయకుడు ఈడిగ చంద్రశేఖర్ గౌడ్ బనగానపల్లె మండల పరిషత్ లోని నందవరం 1 ప్రాదేశిక నియోజవర్గ సభ్యుడిగా (ఎంపీటీసీ ) ఏకగ్రీవంగా ఎన్నికై బనగానపల్లె ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ ద్వారా ధ్రువీకరణ పత్రము అందుకున్న ఈడిగ చంద్రశేఖర్ గౌడ్ ఈ సందర్భంగా గ్రామంలోని వైఎస్ఆర్సిపి నాయకులు మరియు కార్యకర్తలు చంద్రశేఖర్ గౌడ్ కు అభినందనలు తెలియజేశారు



## వైస్సార్సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చల్లా విఘ్నేశ్వర రెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఔక్ మండలం వైస్సార్సీపీ ఎంపీటీసీ లు



బనగానపల్లె, అక్టోబర్ 27,పల్లెవెలుగు అవుకు మండలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులు అయినటువంటి ఉప్పలపాడు గ్రామానికి చెందిన పెట్నికోట బాలన్న, కొండమనాయునిపల్లె గ్రామానికి చెందిన అక్కసాని లక్ష్మీదేవి, మెట్టుపల్లె గ్రామానికి చెందిన మేకలశేషమ్మ, గుండ్లశింగవరం గ్రామానికి చెందిన జి. మల్లికార్జున, అన్నవరం గ్రామానికి చెందిన దామల సుజాత ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు అవుకు గ్రామంలోని చల్లా ప్రజాభవన్ నందు వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మరియు లికర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానమునకు భక్తుల విరాళం



బనగానపల్లె, అక్టోబర్ 27,పల్లెవెలుగు మండలం లోని నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు మార్కాపురం జిల్లా, వెలిగండ్ల వాస్తవ్యులు అనిశెట్టి వెంకట నారాయణ వారి ధర్మపత్ని లక్ష్మీదేవి వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 25,116/- రూ" చందాను ఆలయ డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందచేశారు.

# ముగిసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

-ఓటు హక్కు వినియోగించుకున్న 1,106 మంది ఎన్నికల విధులు నిర్వహించే ఓటర్లు
- 763 మంది పురుషులు, 343 మంది మహిళల ఓటింగ్
- అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : స్థానిక ఎన్నికల నేపథ్యంలో కర్నూలు నగరపాలక సంస్థ ఓటరు జాబితాలో ఓటు హక్కు కలిగి, కర్నూలుతో పాటు ఇతర ప్రాంతాల్లో ఎన్నికల విధులు




నిర్వహిస్తున్న ఉద్యోగులు, పోలీసు సిబ్బందికి మంగళవారం నిర్వహించిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో 1,106 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు వెల్లడించారు. నగరంలోని దామోదరం సంజీవయ్య మెమోరియల్ పాఠశాలలో చల్లా ఓబులేసు పర్యవేక్షణలో నిర్వహించిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో మొత్తం 1,106 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, వీరిలో 763 మంది పురుషులు, 343 మంది మహిళలు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలింగ్ సిబ్బంది, పోలీసు సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

# ఓటరు స్లిప్పులపై ఆందోళన అక్కర్లేదు

● ఓటు వేయడానికి ఓటరు స్లిప్పు తప్పనిసరి కాదు ● ఎస్ఈసీ వెబ్‌సైట్‌లో ఓటరు వివరాలతో పాటు గుర్తింపు కార్డుతో ఓటు హక్కు వినియోగించుకోవచ్చు ● అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : ఓటరు స్లిప్పు లేకపోయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఓటు వేయడానికి ఓటరు స్లిప్పు తప్పనిసరి కాదని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు స్లిప్పు కేవలం ఓటరు వివరాలు, వార్డు నంబరు, పోలింగ్ కేంద్రం వివరాలను తెలుసుకోవడానికి మాత్రమే ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఓటర్లు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ ఫ్ట్రజూం://ంవఏ-వఎం.ఖజూ.స్త్రశీజ.అఅ/ఖజూంవఏ/ ను సందర్శించి తమ ఓటరు వివరాలు, పోలింగ్ కేంద్రం వివరాలను తెలుసుకోవచ్చని సూచించారు. ఓటరు స్లిప్పు లేకపోయినా, ఎన్నికల సంఘం ఆమోదించిన గుర్తింపు కార్డును చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, అనవసరమైన అపోహలకు గురికావద్దని చల్లా ఓబులేసు సూచించారు.

# కూటమి ప్రభుత్వ అసమర్థ పాలనే నంద్యాలలో కనిపిస్తోందని పేర్కొన్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి.

● స్థానిక సంస్థల ఎన్నికలలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి రాజీలేని పోరాటం. మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.
● నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 27, 30, 33 వార్డులలో ముమ్మరంగా వైఎస్ఆర్సీపీ ఎన్నికల ప్రచారం.
● ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 27, 30, 33 వార్డులలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం హోరెత్తింది. మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ ప్రచారంలో పాల్గొని వైఎస్ఆర్సీపీ అభ్యర్థుల విజయానికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 30వ వార్డు అభ్యర్థి ప్రసన్న కుమారి, 33వ వార్డు అభ్యర్థి దేరెడ్డి జ్యోతి , 27వ వార్డు అభ్యర్థి సునీత అమృత రాజ్ గెలుపును ఆకాంక్షించి ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ అసమర్థ పాలనను ప్రజలకు వివరిస్తూ, వచ్చే ఎన్నికలలో వైఎస్ఆర్సీపీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

కూటమి అసమర్థ పాలన గురించి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ...నంద్యాలలో అభివృద్ధి గురించి మాట్లాడలేని అసమర్థ నాయకులు ఇప్పుడు తనపై విమర్శలు చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాలు మాట్లాడితే రోడ్డున పడతారని, మాట్లాడేటప్పుడు హుందాగా మాట్లాడితే బాగుంటుందని ఆయన హితవు పలికారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత



నంద్యాలలో ఎక్కడైనా ఒక శాశ్వతమైన పని చేశారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రతి పనికి ఒక రేటు కట్టారని, డబ్బు లేకుంటే ఏ పని జరగడం లేదని నంద్యాల ప్రజలు చర్చించుకుంటున్నారని ఆరోపించారు. చేతనైతే ప్రజలకు మంచి చేయాలని, అంతేగాని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని హెచ్చరించారు. నంద్యాల ప్రజలందరూ మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్ అభ్యర్థులను ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

వైసీపీ నేత మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల అంటేనే ఒక చారిత్రక ప్రాంతమని, 1999లో టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో ఎస్పీవై రెడ్డి పోటీ చేసినప్పుడు, మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మద్దతు తెలిపి తెలుగుదేశం పార్టీని భూస్థాపితం చేశారన్నారు. నేడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, నంద్యాలలో అన్ని స్థానాలకు ఎన్నికలు జరిగే విధంగా కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఒక గొప్ప నాయకుడిగా నిలిచారని ప్రశంసించారు. రాష్ట్రంలో అన్నిచోట్ల రాజీలు, ఏకగ్రీవాలు జరుగుతుంటే, నంద్యాలలో ఎలాంటి రాజీ లేకుండా గుండె ధైర్యంతో కార్యకర్తలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. 2029 ఎన్నికలలో రాష్ట్రంలో నంద్యాల నెంబర్ వన్ స్థానంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పుడు జరిగే స్థానిక ఎన్నికలలో చైర్మన్ అభ్యర్థి అమీర్ బాష( దాల్మిల్ అమీర్)తో పాటు 27, 30, 33 వార్డుల వైఎస్ఆర్సీపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద పాల్గొన్నారు.

# కర్నూలు అభివృద్ధికి కూటమి అభ్యర్థులను గెలిపించండి: మంత్రి టీజీ భరత్

18, 19, 20, 21వ వార్డుల్లో మేయర్ అభ్యర్థి విజయ ప్రత్యూషతో కలిసి మంత్రి విస్తృత ప్రచారం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగర అభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగరంలోని 18, 19, 20, 21వ వార్డుల్లో కూటమి మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల విజయ ప్రత్యూషతో కలిసి మంత్రి టీజీ భరత్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని కూటమి అభ్యర్థులకు మద్దతు కోరారు. 18వ వార్డులో బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి కాశీ విశ్వనాథ్‌కు, 19వ వార్డులో తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి షేక్ జకియా అక్సారికి, 20వ వార్డులో కార్పొరేటర్ అభ్యర్థి శివమ్మ, 21వ వార్డు జనసేన కార్పొరేటర్ అభ్యర్థి పెరపోగు లలితకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై,



బీజేపీ అభ్యర్థికి కమలం గుర్తుపై, జనసేన అభ్యర్థికి గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అలాగే కూటమి మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల విజయ ప్రత్యూషకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. కర్నూలు నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నగర ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు రహదారులు, తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్తోందని మంత్రి పేర్కొన్నారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు మరింత వేగంగా కొనసాగాలంటే స్థానిక సంస్థల్లోనూ కూటమి అభ్యర్థులు విజయం సాధించడం అవసరమని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ కర్నూలు నగరాన్ని మరింత అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం.

**-పోలింగ్‌కు ముందు, పోలింగ్ సమయంలో, పోలింగ్ ముగిసిన తర్వాత ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలి.**

**-ఎన్నికల నిబంధనల అమలుపై అప్రమత్తంగా ఉండాలి.. నివేదికలను నిర్దేశిత నమూనాలో సమర్పించాలి.**

**-జాయింట్ కలెక్టర్ జి. సూరజ్ ధనుంజయ్.**




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరిగేలా సూక్ష్మ పరిశీలకులు (మైక్రో అబ్జర్వర్లు) కీలక పాత్ర పోషించాలని జాయింట్ కలెక్టర్ జి. సూరజ్ ధనుంజయ్ సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకుని, పోలింగ్ ప్రక్రియలో ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై సూక్ష్మ పరిశీలకులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జెసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఎన్నికల పోలింగ్ ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేలా నిశితంగా పరిశీలించడంలో సూక్ష్మ పరిశీలకులు (మైక్రో అబ్జర్వర్లు) కీలక పాత్ర పోషించాలని సూచించారు. పోలింగ్‌కు ముందు, పోలింగ్ సమయంలో, పోలింగ్ ముగిసిన అనంతరం చేపట్టాల్సిన విధులపై సూక్ష్మ పరిశీలకులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో పరిస్థితులు, ఓటర్లకు కల్పించిన సదుపాయాలు, బలహీన వర్గాల ఓటర్లపై ఒత్తిళ్లు లేదా ఆధిపత్య ధోరణులు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు వంటి అంశాలను తటస్థంగా పరిశీలించాలన్నారు. నిబంధనల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

పోలింగ్ కేంద్రాల వెలుపల ఓటర్లకు తగిన స్థలం, ఓటరు గుర్తింపు కార్డులు, ఓటర్ల జాబితాలు అందుబాటులో ఉన్నాయా లేదా గమనించాలని సూచించారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఎన్నికల ప్రచారం జరుగుతున్నా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులు తలెత్తినా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. పోలింగ్ ప్రారంభానికి ముందు బ్యాలెట్ బాక్సును ఖాళీగా చూపించడం, సీలింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించడం, పోలింగ్ ఏజెంట్ల హాజరు, ఎన్నికల సామగ్రి వినియోగం వంటి అంశాలను పరిశీలించాలని తెలిపారు. అనెక్సర్-3 మార్గదర్శకాల ప్రకారం నివేదికలుఎన్నికల సంఘం నిర్దేశించిన అనెక్సర్-3లోని మార్గదర్శకాలను అనుసరించి పరిశీలన చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. అందించిన ప్రశ్నావళిలోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితుల ఆధారంగా 'అవును' లేదా 'కాదు' రూపంలో సమాధానాలు నమోదు చేయాలని, నివేదికలను నిర్దేశిత నమూనాలో సమర్పించాలని స్పష్టం చేశారు. సూక్ష్మ పరిశీలకులు ఎలాంటి పక్షపాతానికి తావివ్వకుండా, ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా విధులు నిర్వహిస్తూ, పోలింగ్ ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేందుకు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. డిఆర్ఓ రామునాయక్, ఎల్డియం అయ్యపురెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పాల్గొన్నారు.

# బండి ఆత్మకూరు మండలంలో బరిలో ఉన్న అభ్యర్థులు వీరే!

బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 27: బండి ఆత్మకూరు మండలంలో మండల ప్రాదేశిక సభ్యులకు సంబంధించి పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలను ఎన్నికల అధికారులు మంగళవారం రాత్రి ప్రకటించారు. ఏ కోడూరు : ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి పబ్బతి అనిత మేరీ, మల్లెపూలు నాగలక్ష్మి ఇండిపెండెంట్, మల్లె పోగుల బాల ఉసేనమ్మ ఇండిపెండెంట్, మాడుగుల మరియమ్మ టిడిపి, మాడుగుల విశ్వాసమ్మ కమ్యూనిస్టు పార్టీ, మెట్టూరు గ్రేసమ్మ ఇండిపెండెంట్, మెట్టూరి సౌదామిని వైయస్సార్ పార్టీ, బి కోడూరు కు సంబంధించి ఇరగ దిండ్ల బాలుడు ఇండిపెండెంట్, ఎలుక మల్లీశ్వరయ్య జనసేన, దే రెడ్డి విశ్వనాథరెడ్డి వైయస్సార్, బండి ఆత్మకూరు ఒకటి, ఇటికె ల రాఘవేందర్ రెడ్డి ఇండిపెండెంట్, కడపయ్య గారి సుబ్బారెడ్డి ఇండిపెండెంట్, బైరెడ్డి లక్ష్మిరెడ్డి టిడిపి, సీమ మాధవరెడ్డి వైఎస్ఆర్ పార్టీ, బండి ఆత్మకూరు టు, చాకలి మహేశ్వరి ఇండిపెండెంట్, బైరెడ్డి లక్ష్మీదేవి టిడిపి, షేక్ బియ్య గారి రుక్షాన వైఎస్ఆర్, భోజనం: గౌడుగు ఓబులేసు టిడిపి, గౌడుగు జీవన్ కుమార్ ఇండిపెండెంట్, గౌడుగు మోహన్ గాంధీ వైయస్సార్, చిన్నదేవలాపురం: ఎండూరి విష్ణువర్ధన్ రెడ్డి ఇండిపెండెంట్, నందగారి శివయ్య ఇండిపెండెంట్, మద్దినేని శివుడు తెలుగుదేశం, శాఖమూరి ఇంద్రకాంత్ ఇండిపెండెంట్, శాఖమూరి సుబ్బారెడ్డి వైయస్సార్, ఈర్నపాడు: ఎర్రం గోపాల్ రెడ్డి ఇండిపెండెంట్, పిట్టం నాగేశ్వర్ రెడ్డి వైయస్సార్, పిట్టం వెంకట శివ నాగేంద్ర వరప్రసాద్ రెడ్డి ఇండిపెండెంట్, బండి శ్రీనివాసులు తెలుగుదేశం, జి లింగాపురం: నర్రెద్దుల సుబ్బ లక్ష్మమ్మ వైయస్సార్, షహీదా టిడిపి, కడమల కాలువ మద్దిగారి బాలలక్ష్మమ్మ టిడిపి, వైయస్సార్ మద్దిగారి రమణమ్మ వైఎస్ఆర్, మేకల ఉసేన్ అమ్మ ఇండిపెండెంట్, మేకల చరిత ఇండిపెండెంట్, పార్నపల్లె : గోదా సుబ్బలక్ష్మమ్మ వైఎస్ఆర్, వల్లపు లక్ష్మి సిపిఐ, వీపనగండ్ల విజయలక్ష్మి టీడీపీ, పెద్దదేవలాపురం: దస్వేశ్వర నాయక్ టిడిపి, వెంకటరమణ నాయక్ బిజెపి, రామకృష్ణ నాయక్ వైయస్సార్, సామన్న నాయక్ ఇండిపెండెంట్, సంత జుటూరు : దూదేకుల మౌలాలి ఇండిపెండెంట్, పెద్దినేని శ్రీలత వైఎస్ఆర్, ఎలగల ధనలక్ష్మి టిడిపి, సింగవరం దాసరి మనీషా టిడిపి, ఆదిలక్ష్మి ఇండిపెండెంట్, వాడాల దేవమ్మ వైయస్సార్, ఎర్రగుంట్ల :గుట్టపాటి బేబీ రాణి వైఎస్ఆర్, వారం కృష్ణకుమారి ఇండిపెండెంట్, దే రెడ్డి నాగలక్ష్మి టిడిపి, అభ్యర్థులు బరిలో ఉన్నారు.

# మా బంగారం కంటే నీ మనసే బంగారం!

**మారుతి నాయుడుకు బంగారు బజార్‌లో ప్రజల అభిమానం.. మా ఓటు సైకిల్‌కే!**
**నాగమణి గెలుపు కోసం ముమ్మర ప్రచారం.. రంగంలోకి దిగిన టీడీపీ అగ్రనేతలు.**

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మున్సిపల్ బజార్‌లో నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.



బంగారం దుకాణాల్లో ఆసక్తికర సంభాషణ!

బంగారు బజార్‌లోని బంగారు దుకాణాలను సందర్శిస్తూ మారుతి నాయుడు తన సోదరి నాగమణికి మద్దతుగా ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొందరు వ్యాపారులు, ప్రజలు మారుతి నాయుడిని ఉద్దేశించి "మా షాపుల్లోని బంగారం కంటే నీ మనసే ఇంకా బంగారం.. మారుతి, మా ఓటు సైకిల్‌కే!" అంటూ తమ అభిమానాన్ని వ్యక్తం చేసినట్లు ప్రచారంలో ఆసక్తికర చర్చ సాగింది. ఈ పరిణామం ఎన్నికల ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

చైర్‌పర్సన్ ఎన్నికల ప్రచారంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఎన్డీఏ కూటమి తరఫున టీడీపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన నాగమణి గెలుపు కోసం ఆమె సోదరుడు, టీడీపీ యువ నాయకుడు మారుతి నాయుడు పట్టణంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం సాయంత్రం బంగారు

నాగమణి గెలుపే లక్ష్యంగా టీడీపీ శ్రేణుల ప్రచార జోరు

ఆదోని మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా టీడీపీ శ్రేణులు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. పట్టణంలోని పలు వార్డుల్లో నాగమణి విజయాన్ని కాంక్షిస్తూ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు.

76 ఏళ్ల వయసులోనూ మాజీ ఎమ్మెల్యే కొంక మీనాక్షి నాయుడు స్వయంగా ప్రచారంలో పాల్గొంటూ, సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆదోని అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరుతున్నారు. ఆయన ప్రచారంలో పాల్గొనడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది.

ప్రచార బరిలో టీడీపీ ముఖ్య నాయకులు

నాగమణి గెలుపు కోసం జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, టీడీపీ సీనియర్ నాయకుడు మదిరె భాస్కర్ రెడ్డి, ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకుడు గుజ్జరి రౌఫ్, టీడీపీ యువ నాయకులు భూపాల్ చౌదరి, సిద్ధార్థ నాయుడు తదితరులు ప్రచారం నిర్వహిస్తున్నారు.

మొత్తంగా ఆదోని మున్సిపల్ ఎన్నికల ప్రచారం రోజురోజుకూ వేడెక్కుతుండగా, నాగమణి విజయమే లక్ష్యంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా ముందుకు సాగుతున్నారు.

# ఆదోని మండలం టు జెడ్పీటీసీగా కురువ శంకరమ్మ.



- ఆదోని మండలం-2 జెడ్పీటీసీ అభ్యర్థిగా కురువ సామాజిక వర్గానికి అవకాశం.
- టీడీపీ నాయకత్వ నిర్ణయంపై కురువ కుటుంబ సభ్యుల హర్షం.



ఆదోని (పల్లె వెలుగు): కర్నూలు జిల్లా ఆదోని మండలం నారాయణపురం గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబ నేపథ్యం ఉన్న కె. బసవరాజు కుటుంబం ప్రస్తుతం ఆదోని పట్టణంలో వ్యాపార రంగంలో స్థిరపడింది. శంకరమ్మ భర్త కె. బసవరాజు, వారి కుమారులు రాఘవేంద్ర, ప్రవీణ్ ఆదోని పట్టణంలో వ్యాపారాలు నిర్వహిస్తూ తెలుగుదేశం పార్టీతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు.

టీడీపీ నాయకుడు కొంక మీనాక్షి నాయుడు కుటుంబానికి అత్యంత సన్నిహితంగా మెలుగుతూ, పార్టీ కార్యక్రమాల్లో తమ వంతు సహకారం అందిస్తూ వస్తున్న ఈ కుటుంబానికి రాజకీయంగా గుర్తింపు లభించడంపై కురువ సామాజిక వర్గం కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

2026 స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆదోని మండలం-2 జెడ్పీటీసీ అభ్యర్థిత్వాన్ని కురువ సామాజిక వర్గానికి కేటాయించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. సామాజిక వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా ఆయా వర్గాల అభివృద్ధికి, రాజకీయ ఎదుగుదలకు అవకాశం లభిస్తుందని అభిప్రాయపడ్డారు.

కురువ సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించిన నాయకత్వ నిర్ణయం పట్ల పలువురు సామాజిక వర్గ పెద్దలు, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఎన్నికల నేపథ్యంలో పింఛన్ల పంపిణీకి పటిష్ట ఏర్పాట్లు చేయాలి.

**అక్టోబర్ 30న పింఛన్ల పంపిణీ.. 29న నగదు ఉపసంహరణకు చర్యలు.**

**బ్యాంకు శాఖల్లో నగదు కొరత లేకుండా చూడాలి: జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నవంబర్ 1న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు, నవంబర్ 3న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో, పింఛన్ల పంపిణీకి ఎలాంటి ఆటంకాలు కలగకుండా పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతికి లోబడి అక్టోబర్ 30న పింఛన్ల పంపిణీ చేపట్టేందుకు, అక్టోబర్ 29న నగదు ఉపసంహరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత రీజినల్ మేనేజర్లు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ బ్యాంకు శాఖల్లో తగినంత నగదు అందుబాటులో ఉండేలా చూడాలని, నగదు కొరత కారణంగా పింఛనుదారులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పింఛన్ల పంపిణీని సజావుగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.



## బండి ఆత్మకూరు మండలంలో ఎంపీటీసీ బరిలో 51 మంది అభ్యర్థులు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 27: నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలంలో ఎంపీటీసీ ఎన్నికల బరిలో మొత్తం 51 మంది అభ్యర్థులు నిలిచారు. తుది పోటీలో వైఎస్సార్‌సీపీ నుంచి 14 మంది, తెలుగుదేశం పార్టీ నుంచి 13 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఇతర పార్టీల విషయానికి వస్తే బీజేపీ నుంచి ఒకరు, సీపీఐ(ఎం) నుంచి ఇద్దరు, కాంగ్రెస్ నుంచి ఒకరు, జనసేన నుంచి ఒకరు బరిలో ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థులు 19 మంది పోటీలో నిలిచారు. మండలంలో మొత్తం 14 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనుండగా, తుది అభ్యర్థుల జాబితా ప్రకారం 51 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

## బనగానపల్లె నియోజకవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నికైన జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అభినందనలు

బనగానపల్లె, అక్టోబర్ 27,పల్లెవెలుగు స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు బనగానపల్లె కార్యాలయంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారిని అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని బాధ్యతగా స్వీకరించి, గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యం.. ప్రజల సంక్షేమమే ప్రాధాన్యం! ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని, సమన్వయంతో ముందుకు సాగుతూ బనగానపల్లె నియోజకవర్గంలోని గ్రామాల సమగ్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.



## నంద్యాల జిల్లా వ్యాప్తంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల ఉపసంహరణకు పటిష్ట పోలీసు బందోబస్తు.



పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా వ్యాప్తంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఆయా సబ్ డివిజన్ పోలీసు అధికారుల సూచనలతో సంబంధిత పోలీసు అధికారులు తమ సిబ్బందితో కలిసి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎంపీడీవో కార్యాలయాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ల ఉపసంహరణ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు. అలాగే, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద తగినంత పోలీసు సిబ్బందిని నియమించి 24/7 తనిఖీలు నిర్వహిస్తున్నారు. నంద్యాల జిల్లాలోకి అక్రమంగా నగదు, మద్యం, ఇతర నిషేధిత వస్తువులు రవాణా కాకుండా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా, ప్రశాంతంగా కొనసాగేందుకు పోలీసు శాఖ అప్రమత్తంగా విధులు నిర్వహిస్తోంది. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసు శాఖ స్పష్టం చేసింది.

## నంద్యాల బాలాజీ కాంప్లెక్స్‌లో వైసీపీ ఎన్నికల ప్రచారం





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని 13వ వార్డు బాలాజీ కాంప్లెక్స్‌లో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శవ్వా మనోహర్ రెడ్డి, చైర్మన్ అభ్యర్థి దాల్ మిల్ అమీర్ బాషా,గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేసి సభ నిర్వహించారు. వైసీపీ అభ్యర్థి మనోహర్ రెడ్డికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా వైసీపీ అభ్యర్థి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, 13వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను గుర్తించి పరిష్కరించడమే తన ధ్యేయమని పేర్కొన్నారు. వార్డు అభివృద్ధికి, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. బాలాజీ కాంప్లెక్స్ లో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా రెచ్చగొట్టే విధంగా చేయడం సిగ్గుచేటు అని రాజకీయాలు ఇందాక చేయాల తప్ప అడ్డుకోవడం రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం సరైనది కాదన్నారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, నంద్యాల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వ పనితీరును విమర్శించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని, ప్రస్తుత ప్రభుత్వం నంద్యాల అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆరోపించారు. నంద్యాల వైఎస్ఆర్సిపి చైర్మన్ అభ్యర్థి దాల్ మిల్ అమీర్ బాషా, ను 13వ వార్డు వైసీపీ అభ్యర్థి శావ్వా మనోహర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు బాలాజీ కాంప్లెక్స్‌లో ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీసేలా వ్యవహరించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. రాజకీయాల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దాడులకు పాల్పడే ధోరణిని ప్రజలు అంగీకరించరని, ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుత రాజకీయాలు కొనసాగాలని అన్నారు. ప్రజల తీర్పే అంతిమమని, ఎన్నికల్లో ఓటు ద్వారా ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియజేస్తారని పేర్కొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com